


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
మంగళవారం2, జులై 2024






# మా గోడు ఆలకించండి..

- సింగరేణి(కారేపల్లి) గ్రామ ఏడో వార్డు కాలనీవాసుల గోడు
- ఏడవ వార్డు మట్టి రోడ్ల గోస ..
- సిసి రోడ్లుగా మార్చండి...



సింగరేణి సూర్య మేజర్ న్యూస్ : సింగరేణి(కారేపల్లి)మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యశాల ఎదురుగుండా ఉన్న మట్టి రోడ్డు,గత 25 సంవత్సరాల నుండి ఈ కాలనీవాసులము ఇంటికో కొంచెం డబ్బులు వేసుకొని నల్ల రేగడి మట్టి పైన మరం తోలించుకోని రోడ్డు వేయించుకున్నాము.అప్పట్లోనే లక్షల రూపాయలు మరం తోలించాము.గత పాలకులు మా ఏడవ వార్డు మర్చిచారు. ఎన్నిసార్లు గ్రామ పాలకులకు గతంలో వైరా నియోజకవర్గ పరిపాలకులకు వినతి పత్రాల ఇచ్చిన,మా మట్టి రోడ్లను సిసి రోడ్లుగా మార్చాలని కాలని నివాసులు కోరుకున్నారు. అయినా మమ్మల్ని పట్టించుకునే వాళ్ళు లేరు అని వారు వాపోతున్నారు.వైరా నియోజకవర్గ పాలిటి బాధలను తీరుస్తారని మీకు విన్నవించుకుంటున్నాము. ఎమ్మెల్యే మిమ్మల్ని మట్టి రోడ్లు సిసి రోడ్లుగా మార్చమని కోరుకుంటున్నాను.

2వ పేజీలో...

## ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులు

ఉద్యోగ విరమణ పొందన పోలీస్ అధికారులను ఘనంగా సన్మానించిన పోలీస్ కమిషనర్



2లో...



2లో...

## వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి

వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల

# అయోమయంలో అంగన్వాడీలు!

- 65 ఏళ్లు దాటితే పదవి విరమణ తప్పనిసరి అన్న ప్రభుత్వం
- విధులకు రావద్దని అంగన్వాడీ టీచర్లు హెల్పర్లకు స్పష్టికరణ
- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ
- రిటైర్మెంట్ ప్యాకేజీ లో భాగంగా టీచర్కు లక్ష
- హెల్పర్ కు 50,000 ఇస్తామన్న సర్కార్
- ప్యాకేజీ పెంచాలని అంగన్వాడీల డిమాండు!

2లో...



కామేపల్లి సూర్య మేజర్ న్యూస్ : అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల పదవీ విరమణను రాష్ట్ర ప్రభుత్వం కఠినతరం చేసింది. ఈ ఏడాది ఏప్రిల్ 30 నాటికి 65 ఏళ్లు పూర్తి చేసుకున్న టీచర్లు, హెల్పర్లు తప్పకుండా రిటైరవ్వాలని ఆదేశించింది. నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు స్పష్టం చేసింది. ఈ మేరకు తగిన చర్యలు తీసుకోవాలంటూ రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ సంచాలకులు నిర్మల కాంతి వెస్లీ తరపున సంయుక్త సంచాలకులు కేఆర్ఎస్ లక్ష్మీదేవి మెమో విడుదల చేశారు.



## నేడు మహబూబాబాద్, ఖమ్మం జిల్లాల్లో మంత్రి పొంగులేటి పర్యటన

సీతారామ ప్రాజెక్ట్ పాలేరు లింకు కాలువల సందర్శన

పాలేరు నియోజకవర్గ అభివృద్ధి పనుల పై అధికారులతో సమీక్ష

2లో...

ఖమ్మం సూర్య బ్యూరో: తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మహబూబాబాద్, ఖమ్మం జిల్లాల్లో మంగళవారం పర్యటించనున్నారు.







**పదోన్నతి పై హైదరాబాద్ వెళ్లి న కలెక్టర్ వి పి గౌతమ్‌కు ఖమ్మం జిల్లా అధికారుల ఆత్మీయ వీడ్కోలు సన్మానం..**

# ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పూర్తి చేయాలి



జిల్లా అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్



**ఖమ్మం, (సూర్య బ్యూరో):** ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యతనిచ్చి, త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ప్రజావాణి నిర్వహించి, ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించి, సంబంధిత అధికారులకు పరిష్కారానికి ఆదేశాలు ఇస్తూ ఫార్వార్డ్ చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల నుండి బోడ సక్రియా, తనకు పుట్టకోట గ్రామంలో సర్వే నెం. 39 లో 12 కుంటల భూమి ఉన్నట్టు, పాస్ బుక్ ఇప్పించగలందులకు కోరగా, ఖమ్మం అర్బన్ తహశీల్దార్ ని అదనపు కలెక్టర్ చర్యలకై ఆదేశించారు. పెనుబల్లి మండలం చౌడవరం నుండి గుర్రం వెంకటేశ్వర రావు, తనకు వినికిడి లోపం ఉన్నట్లు, ఆసరా పెన్షన్ మంజూరుకు కోరగా, డిఆర్డీవో ని పరిశీలించి, తగుచర్యకై ఆదేశించారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం కు ఎంపికైన విద్యార్థిని విద్యార్థులకు హార్వెస్ట్ స్కూల్ యాజమాన్యం పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ ఇవ్వలేదని, విద్యార్థుల తల్లిదండ్రులు తెలుపగా, జిల్లా విద్యాధికారిని తగుచర్యకై ఆదేశించారు. కారేపల్లి గ్రామం, సింగరేణి మండలం నుండి అలగడి పద్మ, తమకు ప్రభుత్వం ఇచ్చిన ఇనాం భూమి కబ్జాకు గురయినట్లు, తిరిగి తమకు ఇప్పించగలందులకు కోరగా, ఆర్డీవోను విచారించి, తగుచర్యలు తీసుకోవాల్సిందిగా అదనపు కలెక్టర్ ఆదేశించారు. స్థానిక బ్యాంకు కాలని, ఖానాపురం హవెలి నుండి సామినేని వెంకటేశ్వర్లు, తన కుమార్తె కు ఆధార్ కార్డ్ కొరకు అప్లై చేసినట్లు, ఆధార్ అప్రూవ్ కానట్లు తెలుపగా, తహశీల్దార్ ను తగుచర్యకై ఆదేశించారు. ఖమ్మం నుండి ముదిగుండ్ల నాగ అనిల్ కుమార్, తాను మూగ, చెవిటి వాడినని, డిగ్రీ చదివానని, ఉపాధి కోసం ఉద్యోగం ఇప్పించాలని కోరగా, జిల్లా ఉపాధి కల్పన అధికారిని తగుచర్యకై అదనపు కలెక్టర్ ఆదేశించారు. వైరా, హనుమాన్ బజార్ నుండి డి. నరసింహా రావు, తన కుమారునికి బిసి సంక్షేమ హాస్టల్ లో సీటు కొరకు కోరగా, జిల్లా బిసి సంక్షేమ అధికారిణిని తగుచర్యకై ఆదేశించారు. సింగరేణి మండలం, గ్రామం నుండి కొమ్ము ఉపేంద్రయ్య, తనకు 2020-21లో ఎస్సి యాక్షన్ ప్లాన్ క్రింద మంజూరయిన ఋణానికి సబ్సిడీ విడుదలకు కొరగా, ఇడి ఎస్సి కార్పొరేషన్ కి తగుచర్యకై ఆదేశించారు. ఖమ్మం నుండి డి. సంధ్య డబుల్ బెడ్ రూం మంజూరుకు కోరగా, తహశీల్దార్ కి తగుచర్యకై అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, జెడ్పి సిఇఓ ఎస్. వినోద్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గిట్టుబాటు ధరలు కల్పించాలి

**రైతు భరోసా తక్షణమే విడుదల చేయాలి**

***తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు***



**వైరా.సూర్యమేజర్ న్యూస్ :** వ్యవసాయ ఉత్పత్తుల మద్దతు ధరల పెంపుదల చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా జరిగే ఉద్యమం లో రైతులను భాగస్వాములు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. సోమవారం జరిగిన తెలంగాణ రైతు సంఘం వైరా మండల కమిటీ సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 14 రకాల పంటలకు మద్దతు ధర నామా మాత్రం గా పెంపుదల చేసి స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు మేరకు మద్దతు ధరలు అమలు చేస్తున్నామని మోసపూరితం గా వ్యవహరిస్తుంది అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖల నుంచి పంట ఉత్పత్తి ఖర్చు కేంద్ర వ్యవసాయ ఉత్పత్తుల ధరల నిర్ణయక కమిటీ కి పంపించిన అంశాలు,సమగ్ర ఉత్పత్తి ఖర్చు లను పరిగణనలోకి తీసుకుని మద్దతు ధరల నిర్ణయం చేయాలని డిమాండ్ చేశారు, గిట్టుబాటు ధరలు కోసం జరుగుతున్న దేశవ్యాప్త ఉద్యమం లో రైతులను భాగస్వాములు చేయుటకు కృషి చేయాలని కోరారు, రాష్ట్రంలో వ్యవసాయం ముమ్మరం గా సాగుతున్న సమయంలో ప్రభుత్వం రైతు భోరసా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు, ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు వనమా చిన్న సత్యనారాయణ, మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు, నల్లమోతు వెంకటనారాయణ,, యనమద్ది రామకృష్ణ, శీలం వెంకటరెడ్డి, బుగ్గ వెంకటేశ్వరరావు,ఎస్ కె మజీద్ తదితరులు పాల్గొన్నారు.

# వివిధ శుభకార్యాలులో పాల్గొన్న మంత్రి తుమ్మల



**సూర్య ప్రతినిధి ఖమ్మం :** మూడో డివిజన్ పరిధి బల్లెపల్లి లోనీ ప్రైవేటు ఫంక్షన్ లో సోమవారం జరిగిన ఇమ్మడి వెంకటేశ్వర్లు కూతురి నూతన వస్త్ర అలంకరణ కార్యక్రమానికి హాజరైన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్న ముఖ్య నాయకులు గుత్తా వెంకటేశ్వర్లు గారు, కార్పొరేటర్ మలీదు జగన్, సొసైటీ చైర్మన్ లు తుపాకుల ఎలగొండ స్వామి,తాతా రఘురాం,దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు,బోయినపల్లి లక్ష్మణ్,కొప్పెర ఉపేందర్,బోడ శ్రావణ్ కుమార్ తదితరలు పాల్గొన్నారు.

# గ్రెస్ విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..** మండల పరిధిలోని తనికెళ్ల గ్రామ సమీపంలో గల గ్రెస్ పాఠశాల విద్యార్థిని,విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,యూనిఫామ్ లను వైరా ఏసిపి రెహమాన్ చేతుల మీదగా పంపిణీచేశారు.సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏసిపి రెహమాన్ మాట్లాడుతూ..పాఠశాల నెల్కొలిపినాటినుండి ఎంతో మంది విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించారని,గ్రేస్ సంస్థలు అందించే ప్రతి సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమలో గ్రెస్ సర్వీస్ సొసైటీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం ఎల్ ప్రసాద్,డైరెక్టర్ అజయ్ కుమార్,శ్రేవెను,వాణి తదితరులు పాల్గొన్నారు.

# డయేరియాను అశ్రద్ధ చేయవద్దు

**మండల ప్రాథమిక వైద్యాధికారి డా. వేముల స్రవంతి**



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):** డయేరియాను అశ్రద్ధ చేయవద్దని డా. వేముల వేముల స్రవంతి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్ డయేరియా కార్యక్రమం జూలై 1 నుండి ఆగస్టు 31 వరకు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని, నిల్వ ఉన్న ఆహార పదార్థాలు తీసుకోకుండా ఎప్పటికప్పుడు సిద్ధం చేసుకున్న ఆహారం మాత్రమే తీసుకోవాలని, మార్కెట్లో కొనుగోలు చేసిన కూరగాయలు, మాంసాహారాన్ని శుభ్రంగా కడిగిన తర్వాతనే ఉపయోగించుకోవాలన్నారు. అతిసార నియంత్రణ మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఆశా కార్యకర్తలు రెండు నెలల పాటు ప్రతి ఇంటిని సందర్శించాలన్నారు. అనంతరం వైస్ ఎంపీపీ గుగులోత్ రమేష్ తో కలిసి బాధితులకు ఓఆర్ఎస్, జింక్ టాబ్లెట్లను ఉచితంగా పంపిణీ చేశారు. సిహెచ్ఓ శ్రీనివాసరావు ఫార్మాసిస్ట్ రాధా లత, స్టాఫ్ నర్స్ రమాదేవి, ల్యాబ్ టెక్నీషియన్స్ అజ్వార్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు దయాకర్ రెడ్డి ఆశీర్వాదం



**సూర్య బ్యూరో/ ఖమ్మం రూరల్ న్యూస్ :** మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అజ్మీర అశోక్ నాయక్ చిన్నారులను మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ తుంబూరు దయాకర్ రెడ్డి ఆశీర్వదించారు. ఖమ్మం రూరల్ మండలం పెద్ద తండా లోని వంశీకృష్ణ ఫంక్షన్ హాల్లో సోమవారం అశోక్ నాయక్ కుమార్తె, కుమారుని ఓణీల, పంచకట్టు వేడుక జరిగింది. ఈ వేడుకకు హాజరైన దయాకర్ రెడ్డి చిన్నారులను దీవించి పట్టు వస్త్రాలను కానుకగా అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకులు అజ్మీర రామ్మూర్తి నాయక్ , మండల అధ్యక్షుడు కళ్లెం వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మంత్రి తుమ్మల



**ఖమ్మం, (సూర్య బ్యూరో):** కోయచలక, రేగుల చలక, రఘునాధపాలెం మండలంలో సోమవారం యండపల్లి సత్యం ఇంట్లో జరిగిన ఆత్మీయ సమ్మేళనం, తేనేటి విందుకు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ముఖ్య నాయకులు,ఎంపీపీ భూక్యా గౌరీ, జడ్పిటిసి మాలోత్ ప్రియాంక,గుత్తా వెంకటేశ్వర్లు , మలీదు జగన్, తుపాకుల ఎలగొండ స్వామి,చోటే బాబా,తాతా రఘురాం, దిరిషల చిన్న వెంకటేశ్వర్లు,బోయినపల్లి లక్ష్మణ్, చెరుకూరి ముత్తయ్య, పూర్ణ, మాదంశెట్టి హనుమంతరావు,యండపల్లి జగన్, వంకాయలపాటి వేణు, యువజన నాయకులు యండపల్లి వెంకటేశ్, సంపత్, సాయి తదితరలు పాల్గొన్నారు.

## పలువురికి తుమ్మల పరామర్శ







**సూర్య ప్రతినిధి, ఖమ్మం :** రుణాలు పాలెం మండలం బూడిదెంపాడు లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కూరపాటి వెంకటరత్నం ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గుత్తా వెంకటేశ్వర్లు గారు,మలీదు జగన్,తుపాకుల ఎలగొండ స్వామి,తాతా రఘురాం,దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు, బోయినపల్లి లక్ష్మణ్, కొప్పెర ఉపేందర్, గోళ్ల రామకృష్ణ, తుమ్మలపల్లి నరసింహా రావు, కళ్యాణపు నరసయ్య, కన్నేటి వంశీ కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘునాధ పాలెం మండలం పుటాని తండా గ్రామానికి చెందిన ధరావత్ బాల ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్న ముఖ్య నాయకులు

# అభ్యుదయ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో డాక్టర్స్ డే



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** అభ్యుదయ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ఈ రోజు ఐ.ఎం. ఏ హాల్ నందు డాక్టర్స్ డే సందర్భంగా పద్మశాలి డాక్టర్స్ ని ఘనంగా సన్మానిచుకున్నారు. ఈ కార్యక్రమం వెలిగేటి చంద్రమోహన్ అధ్యక్షతన జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ సమాజానికి డాక్టర్స్ దేవుడు లాంటి వారు వారిని కాపాడుకోవడం మన బాధ్యత వారిని సన్మానించుకోవడం సంతోషం గా ఉందన్నారు. మన సంఘం నుండి చాలా మంది డాక్టర్స్ అనేక వైద్యులు గా ఉన్నారని మన వైద్యులు దగ్గర చికిత్స చేయించు కునే వారికీ తగ్గించి తీసుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు జెల్లా లక్ష్మినారాయణ,ఉదరి పద్మ, గజేంద్రుల నాగేశ్వరావు, రుద్ర బిక్షం, పిండిప్రోలు రామూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలోవైద్య వృత్తి ఎంతో పవిత్రమైంది



**వైరాసూర్యమేజర్ న్యూస్ :** గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం డాక్టర్స్ డే నిర్వహించారు. గ్రేట్ విజన్ నూతన అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ లగడపాటి ప్రభాకర్ రావు జీఎస్టీ కోఆర్డినేటర్ ఉండ్రు శ్యాంబాబు మాట్లాడుతూ సమాజంలో వైద్య వృత్తికి ప్రాధాన్యత ఇతర వృత్తులకు లేదని అన్నారు. సమాజంలో వైద్య వృత్తికి ప్రత్యేక స్థానం ఉందని అన్నారు. వైద్యో నారాయణ అనే నానుడిని గుర్తు చేస్తూ భగవంతుడు మనిషికి జీవానిస్తే వైద్యుడు జీవానికి పునర్జన్మ అందిస్తారని సమాజంలో వైద్యున్ని దేవుడుతో సమానంగా చూస్తారని అందుకే ఎంతో ప్రాముఖ్యత ఉందని వారు అన్నారు. జోన్ చైర్మన్ ఉండ్రు వరలక్ష్మి మాట్లాడుతూ డాక్టర్ వృత్తి సమాజంలో దైవంతోసమానం అని అన్నారు. అనంతరం క్లబ్ ఆధ్వర్యంలో ప్రముఖ వైద్యులు ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపామురళీకృష్ణ డాక్టర్ కాపా చంద్రకళ ప్రభుత్వ వైద్యురాలు తాత విజయలక్ష్మి లయన్స్ ఐ హాస్పటల్ డాక్టర్ రవిచంద్ర లను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో క్లబ్ వైస్ ప్రెసిడెంట్ గంగవరపు కిషన్ రాయి సెక్రెటరీ జాలా పుల్లారావు కోశాధికారి ఉయ్యూరు రామకృష్ణ జాల మహాలక్ష్మి కే.గోపి వైద్య సిబ్బంది పాల్గొన్నారు







## కరెంట్ షాక్‌తో రైతు మృతి



**ఖమ్మం రూరల్, సూర్య మేజర్ న్యూస్ :** రూరల్ లో విషాదం చోటు చేసుకుంది. ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు. ఈ విషాదకర సంఘటన ఖమ్మం రూరల్ పొల్లేపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై రామారావు తెలిపిన వివరాల ప్రకారం. పోలేపల్లి గ్రామానికి చెందిన కొండం వీరబాబు(26) అనే వ్యక్తి ప్రమాదవశాత్తు విద్యుత్ శాఖ తగిలి దుర్మరణం చెందాడన్నారు. కాగా, మృతుడు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తూ జీవించేవాడు. వీరబాబు మృతునికి భార్య రాజేశ్వరి ఒక కుమారుడు ఉన్నారు. గ్రామంలో అందరితో కలివిడిగా ఉండే వీరబాబు మరణంతో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## గంగుల పుల్లయ్య దశ దిన కర్మలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల కిసాన్ అధ్యక్షులు శీలం బ్రమ్మారెడ్డి



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ జూలై 1 :** పట్టణంలో సోమలింగారెడ్డి వీధిలో నివాసము ఉంటున్న గంగుల పుల్లయ్య ఇటీవల మృతి చెందిన విషయము విధితమే. అందులో బాగంగా, సోమవారం పుల్లయ్య దశ దిన కర్మలో మండల కాంగ్రెస్ పార్టీ కిసాన్ అధ్యక్షులు శీలం బ్రమ్మారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వనుకూరి నరసింహరెడ్డి , మండల బీ సీ సెల్ అద్యక్షులు కృష్ణ, మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు, ఇజ్జగాని శ్రీలత తదితరులు పాల్గొని పుల్లయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగన్వాడీ సమస్యలను పరిష్కరించాలి

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకి వినతి పత్రం అందజేసిన అంగనవాడీలు**



**మధిర, సూర్య మేజర్ న్యూస్:** అంగన్వాడి సమస్యలను పరిష్కరించాలని సోమవారం తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి అంగన్వాడీ టీచర్లు ఆయాలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి టీచర్లకు ఆయాలకు 18వేల వేతనం చెల్లించాలని, గతంలో చేసిన 24 రోజుల సమ్మె కాలపు వేతనం కూడా ఇవ్వాలని పేర్కొన్నారు. అంగన్వాడీ టీచర్లకు రెండు లక్షల రూపాయలు, ఆయాలకు లక్ష రూపాయల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో చావా పద్మ, అన్నం వరలక్ష్మి, ఆయాలు టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యరంగం... నైతికతే కీలకం!



**జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా డాక్టర్ కోటా రాంబాబు ని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు**

**మధిర, సూర్య మేజర్ న్యూస్ :** వైద్యులంటే ప్రజలకు ఒక నమ్మకం. ఒక విశ్వాసం. ప్రాణాలు పోసే దేవుడు. వైద్యుడు, రోగి మధ్య బలమైన బంధం ఉంటుంది. దురదృష్టవశాత్తు ప్రస్తుత కాలంలో ఆ బంధం బలహీనపడుతోంది. విశ్వాసం సడలుతోంది. అనుబంధాన్ని బలోపేతం చేసుకోవాల్సిన బాధ్యత వైద్యుడు, రోగి... ఇద్దరిపైనా ఉంది. సోమవారం జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా స్థానిక కెవిఆర్ హాస్పిటల్ అధినేత డాక్టర్ కోటా రాంబాబుని మాటూరు గ్రామ శాఖ కాంగ్రెస్ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాటూరు గ్రామ శాఖ అధ్యక్షులు ఎక్కటిల కృష్ణారావు,మాజీ వైస్ ప్రెసిడెంట్, కోటేశ్వరరావు మండలం కాంగ్రెస్ నాయకులు, కె.సత్యనారాయణ రాజు, తోట కిషోర్ గ్రామ శాఖ నాయకులు, మైనారిటీ నాయకులు షీలార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యంలో వైద్యుల పాత్ర కీలకం



**–అమ్మ జన్మనిస్తే వైద్యులు పునర్జనమనిస్తారు**
**–చేయూత ట్రస్ట్ అధ్యక్షులు కే వెంకటేశ్వర్లు.**

బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) – ప్రజల ఆరోగ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధతో వైద్యులు కీలక పాత్ర పోషించి సంరక్షిస్తారని అందుకే అమ్మ జన్మనిస్తే వైద్యులు పునర్జన్మనిస్తారని చేయూత ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కే వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేయూత ట్రస్ట్ అధ్వారంలో డాక్టర్ సాహితీకి ఘన సన్మానం చేశారు. అనంతరం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చుట్టుపక్కల గ్రామాల వారు బంజర ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్యం కోసం వచ్చినప్పుడు ఒక వైద్యురాలుగా కాకుండా అమ్మలాగా ప్రేమతో పలకరిస్తూ డాక్టర్ సాహితీ వైద్యం అందిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారని అన్నారు. ప్రధానంగా విద్య, వైద్య రంగాలు పేదరికనికి అందని ద్రాక్ష లాగా ఉన్న ఈ రోజుల్లో మారుమూల గిరిజన ప్రాంతాలకు సైతం పలు హెల్త్ క్యాంపులు నిర్వహించి నాణ్యమైన వైద్యం అందిస్తున్న ప్రభుత్వ వైద్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వైద్యం కోసం వచ్చిన రోగులను ఆప్యాయతగా పలకరించి తీయని మాటల ద్వారా రోగాన్ని నిర్మించడంలో సఫలీకృతమైన డాక్టర్ సాహితీ అన్నారు. భవిష్యత్తులో కూడా మరింత వైద్య సేవలు అందించాలని కోరారు. అనంతరం సన్మాన గ్రహీత డాక్టర్ సాహితీ మాట్లాడుతూ మొలపల్లి బంజరు గ్రామ ప్రజలు అంటే చాలా ఇష్టమని తనకి ఎప్పుడూ తోడుండి అండదండలు చూపిస్తారని అన్నారు. ప్రధానంగా నెలకి పది నుంచి 15 ఫ్రీ డెలివరీలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనే జరుగుతాయని అంతేకాకుండా అన్ని రకాల రక్త పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఫ్రీగా అందించడం జరుగుతుందని వాటితో పాటు నాణ్యమైన వైద్యాన్ని అందిస్తున్నామని అన్నారు.

సేవా కార్యక్రమాలలో చేయూత ట్రస్ట్ చేస్తున్న కార్యక్రమాలు గొప్పవని వైద్యం, విద్య అంశాల్ని ఎన్నుకొని నిరుపేద కుటుంబాలకు అండగా ఉండటం చాలా సంతోషమన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భవాని, వైద్యశాఖ అధికారులు సోమ్లా నాయక్, రవి, రమణమూర్తి, సదల దేవి, ట్రస్టు వైస్ చైర్మన్ కైపు నాగిరెడ్డి, ట్రస్ట్ కుటుంబ సభ్యులు జక్కిరెడ్డి మల్లారెడ్డి, గాదే నర్సిరెడ్డి,సెనగ మల్లేశ్వరరావు, బీజ్జం వెంకట్రావి

## పల్లా రాజేశ్వర్ రెడ్డి అక్రమ అరెస్టును ఖండించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) – గాంధీ హాస్పిటల్ లో నిరాహార దీక్ష కొనసాగిస్తున్న విద్యార్థి సంఘం నాయకుడు మోతిలాల్ నాయక్ ను పరామర్శించడానికి వెళ్లిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని, రాకేష్ రెడ్డిని, పోలీసులు అరెస్ట్ చేయడం పట్ల అశ్వరావుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ ఇంచార్జ మెచ్చా నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేని కాంగ్రెస్ నాయకులు మతిభ్రమించి ఏమి చేస్తున్నామొ తెలియని పరిస్థితిలో కొట్టేమిట్టుడుతున్నారని విమర్శించారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఢిల్లీ టూర్ల పై దృష్టి సారించి ప్రజలను మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీక్ష చేసే విద్యార్థి నాయకులను కనీసం పరామర్శించడానికి కూడా స్వేచ్ఛ లేకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యేలను సెక్యూరిటీతో పరామర్శించడానికి పంపారని, ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలు వెళితే అక్రమ అరెస్టులకు పూనుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి, పార్టీ నాయకులకు చెప్పడమే గాని చేయటం చేతకాదని ఎద్దేవా చేశారు. దమ్ముంటే ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రజల మన్ననలను పొందాలని ఆయన సవాల్ విసిరారు. పెన్షన్లు కూడా సమయానికి ఇవ్వలేని దౌర్భాగ్య పరిస్థితిలో ప్రభుత్వం ఉండడం సిగ్గుచేటని ఆయన అన్నారు. అక్రమ అరెస్టులను మానుకొని ఎన్నికల హామీలను అమలు చేయాలని హితవు పలికారు.

# ప్రభుత్వ విద్య అందరి బాధ్యత

టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–ప్రభుత్వ పాఠశాల విద్యను కాపాడవలసిన బాధ్యత పిల్లల తల్లిదండ్రుల ప్రతి ఒక్కరి పైన ఉన్నదని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు యు. హరీష్ అభిప్రాయపడ్డారు. సోమవారం మండలం కేంద్రంలో ప్రభుత్వ విద్యా పరిరక్షణ కోసం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థుల్ని చైతన్య పరుస్తూ జిల్లా వ్యాప్తంగా తిరుగుతున్న క్రమంలో టేకులపల్లి స్థానిక కళాశాల లో ఆయన మాట్లాడారు. నేడు కార్పొరేట్ కబంధ హస్తాల్లో నలిగిపోతున్న విద్యను, కార్పొరేట్ విద్యా సంస్థల నుండి కాపాడవలసిన బాధ్యత మనందరిపై ఉందని, ప్రభుత్వం అందిస్తున్న విద్యను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో ఉన్నటువంటి పరిస్థితుల్లో కార్పొరేట్ సీట్ల కోసం ఎగబడి తిరిగి ఫీజులు చెల్లించలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న తరుణంలో ఒక్కసారి తల్లిదండ్రులు ఆలోచించి లక్షల రూపాయలు వెచ్చించి, విద్యార్థుల భవిష్యత్తును బట్టి చదువులు కాకుండా, ప్రభుత్వ విద్య వైపు ఆలోచన చేయాలని విశిష్టమైన ఎక్స్పీరియన్స్ గల ఫ్యాకల్టీ నియమించి ,అధునాతనమైన ల్యాబ్స్, మంచి బిల్డింగ్ ఎన్నో సౌకర్యాలను కల్పిస్తూ ఉన్నటువంటి స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, అదేవిధంగా కస్తూరిబా ఇంటర్మీడియట్ గర్ల్స్ కోసం ప్రత్యేకంగా ఉన్నందున వీటిని సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు . ఈ కార్యక్రమంలో టేకులపల్లి మండల నాయకులు రాజేష్, పీటర్, ఐశ్వర్య, తదితరులు పాల్గొన్నారు.



## పాల్వంచ పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు




పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు ఆధ్వర్యంలో పాల్వంచ ప్రభుత్వ వైద్యశాల లోని డాక్టర్లను పట్టణ కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిసిహెచ్ఓ డాక్టర్ రవిబాబుకి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు పుష్పగుచ్ఛాన్ని అందించి స్వాగతం పలికారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ముక్కంటేశ్వరావు, డాక్టర్ సోమరాజు దొర, వివిధ స్పెషలిటీలకు సంభందించిన డాక్టర్లను కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందించారు. ఈ కార్యక్రమంలో రవి బాబు మాట్లాడుతూ అన్ని వసతులు, అన్ని విభాగాలకు సంబంధించిన వైద్యులున్న ప్రభుత్వ ఆసుపత్రి సేవలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం నిర్వహించిన పట్టణ కాంగ్రెస్ నాయకులకు అభినందనలు తెలిపారు. పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు మాట్లాడుతూ వైద్యుల సేవలు వెలకట్టలేనివని డాక్టర్స్ డే వారిని సత్కరించడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియూసి జిల్లా అధ్యక్షులు ఎస్ఏ జలీల్, పట్టణ కాంగ్రెస్ నాయకులు కాల్వ భాస్కర్, అయితా గంగాధర్,మేదరమెట్ల వెంకటేశ్వర రావు, బట్టు మురళి నాయక్, ఎస్ సి సెల్ నాయకులు పెంకి శ్రీను, ఓబిసి నాయకులు కట్టా సోమయ్య,కాంగ్రెస్ పట్టణ నాయకులు దొప్పలపూడి సురేష్, నరహరి,కొమర్రాజు విజయ్, మిరియాల కమలాకర్, రాము నాయక్,భువన సుందర్ రెడ్డి,రమేష్, ఓలపల్లి రాంబాబు, హరి, జల్లారపు నాగేశ్వర రావు, టియూఎఫ్ నాయకులు మంజూర్ అలీ, శనగ రాంచందర్, అరిగే గోపి,భూక్యా గిరి ప్రసాద్,షఫీ,అబ్దుల్లా,ఎన్ఎస్‌యూఐ భార్గవ్, ఇజ్జగాని రవిగౌడ్, ఆలపాటి ప్రసాద్, హుస్సేన్ నాయక్, ఏలూరి రామారావు, కిలారు నాగ మల్లేశ్వర రావు,అప్పారావు, లింగ్యా నాయక్,రఫీ, వేమా రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల వారికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలి

**–మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజ్....**



భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)– భద్రాచలం పట్టణం ఏఎంసీ కాలనీ లో సోమవారం మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశమునకు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. భారతదేశానికి స్వతంత్ర వచ్చే 75 ఏళ్లు గడుస్తున్న నిరుపేదలు నిరుపేదలగానే మిగిలిపోయారని, 75 ఏళ్లలో పేదల సొంతింటి కల కలగానే మిగిలిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భద్రాచల పట్టణంలో నివసిస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేద ప్రజలు అద్దె ఇళ్లలో ఉంటూ పెరిగిన ధరల వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత ప్రభుత్వం పేదల కు కట్టించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను కులమత బేధం లేకుండ నిరుపేదలకు నేరుగా అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు వర్ల రామకృష్ణ, దేగల రాజు, శాంతిరాజు, సామేలు, రాజు, చీకటి దశమ్ బాబు, నాని హరీష్ కొండ దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైద్యులదినోత్సవం

**– వైద్యాధికారి మణిదీప్ ను సన్మానించిన వైస్ ఎంపీపీ దారా**

దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వాసుపత్రిలో వైద్యాధికారి మణిదీప్ ను వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు సోమవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమ్మ జన్మను ఇస్తే వైద్యులు ప్రాణం నిలిపి పునర్జనమునిస్తారన్నారు. వైద్య నారాయణ హరి అనే విధంగా వైద్యుడిని ప్రజలు దేవుడులా కొలుస్తారని ఈ క్రమంలోనే వైద్య సేవలు అందిస్తున్న ప్రతి ఒక్క వైద్యుడికి ఈ సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. వైద్య వృత్తి చాలా ఓపికతో కూడుకున్న వృత్తి అని ఈ దిశలోనే రోగులకు ప్రేమ అభిమానాలతో వైద్యాన్ని అందించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి మండల సూపర్వైజర్ రామారావు, తదితరులు పాల్గొన్నారు.



# కోల్ బెల్ట్ వేలానికి వ్యతిరేకంగా కలక్టరేట్ ముట్టడి- ఎఐటియుసి, సిపిఐ.




ఇల్లందు టౌన్, సూర్య (మేజర్‌న్యూస్)- బొగ్గు గనుల వేలానికి వ్యతిరేకంగా ఈనెల 5వ తేదీన కోల్ బెల్ట్ కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని ఏఐటియూసి, సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టనున్నామని, సింగరేణి సిరులతల్లిని కాపాడుకుందామని ఏఐటీయూసీ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య విజ్ఞప్తి చేశారు. ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునియన్ ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక విఠల్రావు భవన్లో సోమవారం జరిగింది. ఈ సమావేశంలో వర్కర్స్ యునియన్ కేంద్ర కమిటీ అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య హజరై మాట్లాడుతూ సింగరేణి బొగ్గు బ్లాకల వేలానికి వ్యతిరేకంగా 5న జరగబోయే కొల్ బెల్ట్ కలక్టరేట్ ముట్టడి ను విజయవంతం చేయాలని కోరారు. బొగ్గు బావుల ప్రైవేటీకరణ ఓపెన్ టెండర్ల రద్దుకై రాష్ట్ర ప్రభుత్వం ఓపెన్ టెండర్లలో పాల్గొనకుండా కేంద్ర ప్రభుత్వ విధానాన్ని అడ్డుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఐ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసిందని తెలిపారు. సింగరేణిలో 139 సంవత్సరాల అపార అనుభవం ఉన్న సింగరేణి సంస్థకే బొగ్గు బావుల వేలాన్ని రద్దుచేసి సింగరేణికే కేటాయించాలని అందుకు కార్మిక సంఘాలన్నీ ఒక తాటిపై వచ్చి సింగరేణి కార్మికుల పరిశ్రమ అయినా సింగరేణి కాపాడుకొనుటకు తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఉత్తర తెలంగాణను కాపాడుకొనుటకు మరో పోరాటం చేయుటకు సిద్ధం కావాలని భాగస్వాములు కావాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేసారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ సెక్టార్లను కార్పోరేట్ శక్తులకు అప్పనంగా అప్పజెప్పుటకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే వందలాది ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ శక్తులకు అప్పగించిందన్నారు. ఉత్తర తెలంగాణలో ని సింగరేణి బొగ్గు బ్లాక్ లను కూడా ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు అప్పగింతకు ముందుకు వచ్చి రాష్ట్ర ప్రభుత్వంతో సింగరేణి ఓపెన్ టెండర్ల లో పాల్గొనుటకు కేంద్ర ప్రభుత్వం ఒక రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసిందని, కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని ఈ వేలం పాటలో పాల్గొనాలని చెప్పడం తెలంగాణ రాష్ట్ర ప్రజల సంస్థలను నిర్వీర్యం చేయడమే తప్ప ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన తెలంగాణ రాష్ట్రాన్నికి సంబంధించిన కేంద్ర బొగ్గు గనులశాఖ మంత్రి తెలంగాణ ప్రజలను తెలంగాణ పరిశ్రమలను ఆదాని అంబానీలకు ఏజెంటుగా మారడాన్ని కార్మిక వర్గం, ప్రజలు బుద్ధి చెప్పాలని కొరారు. సింగరేణిలో ఉన్న కార్మిక సంఘాలు అన్ని ఒక తాటిపైకి వచ్చి ఐక్యంగా ఏర్పడి వేలం పాటను వ్యతిరేకిస్తూ కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కొరారు. బొగ్గు గనుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా దశలవారీగా ఉద్యమ కార్యక్రమాలు తిసుకోనునట్లు వారు తెలిపారు. ఈసమావేశంలో బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్, ఫిట్ కార్యదర్శులు నూనె శ్రీనివాస్, లచ్చిరామ్,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, సిపిఐ మండల పట్టణ కార్యదర్శులు బందం నాగయ్య, ఉడుత ఐలయ్య,కౌన్సిలర్ కుమ్మరి రవీందర్, బొల్లి కొమరయ్య, వడ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ డాక్టర్ల దినోత్సవ శుభాకాంక్షల తెలియజేసిన సమాజ సేవకులు మాధవ రెడ్డి, టిడిపి నేత అజీమ్...



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)- జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా భద్రాచలం పట్టణ ప్రముఖ డాక్టర్ వెంకట్రావును ఎమ్మెల్యే క్యాంపులో భద్రాచలం పట్టణానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు మాధవరెడ్డి తెలుగుదేశం పార్టీ మహబూబాద్ పార్లమెంటు నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి అజీమ్ ధ్వర్యంలో పలువురు మర్యాదపూర్వకంగా డాక్టర్ వెంకట్రావును కలిసి జాతీయ డాక్టర్ల దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బొకే అందించి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం మాధవరెడ్డి మాట్లాడారు. వైద్యులు దేవుడితో సమానమని ప్రజా ఆరోగ్య సమాజం కోసం నిత్యం కృషి చేస్తుంటారని డాక్టర్ తెల్లం వెంకటరావు ప్రజలకు అందించే వైద్య సేవలను ఆయన కొనియాడారు. జాతీయ డాక్టర్ల దినోత్సవం పురస్కరించుకొని డాక్టర్ల కు ప్రతి ఒక్కరి పేరు పేరునా డాక్టర్ల శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకులు మాధవరెడ్డి, టిడిపి మహబూబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఇన్చార్జి అజీమ్, ఎడమ కంటి రోషి రెడ్డి, గంగాభవాని, తదితరులు పాల్గొన్నారు.

# 22 అడుగుల్లో డ్రైనేజీ నిర్మాణానికి గ్రామస్తులు తీర్మానం

- గ్రామస్తులను ఆందోళన కలిగించిన డ్రైనేజీ నిర్మాణ కొలతలు
- మాజీ జెడ్పిటిసి అంకిరెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు తీర్మానం



చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) - చంద్రుగొండ ప్రధాన సెంటర్ నుంచి జూలూరుపాడు రోడ్ లోని లంకల వాగు వరకు నిర్మిస్తున్న డ్రైనేజీ నిర్మాణాన్ని 22 అడుగుల్లో నిర్మించుటకు గ్రామస్తులందరూ ఏకగ్రీవంగా తీర్మానించారు. సోమవారం మాజీ జెడ్పిటిసి అంకిరెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులతో డ్రైనేజీ నిర్మాణం పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు అందరూ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల క్రితం తమ ఇండ్లను ఏర్పాటు చేసుకున్నామని. 50 అడుగుల డ్రైనేజీ నిర్మాణం చేపట్టడం ద్వారా తమ నివాసాలు పూర్తిగా కోల్పోవడం జరుగుతుందని. దీంతో అందరం పూర్తిగా ఇండ్లు కోల్పోయి నిర్వాసితులంగా మారిపోతామని ఆందోళన వ్యక్తం చేశారు. కొంతమంది కాంగ్రెస్ నాయకులు సైతం అధికారులను, పోలీసులను, తీసుకొచ్చి బలవంతంగా మార్కింగ్ చేపట్టడంతో ఆందోళన మరింతగా పెరిగిందన్నారు. ఏజెన్సీ ప్రాంతం కావడంతో ఇంకోచోట ఇంటి స్థలం కొని ఇల్లు కట్టుకున్న కూడా గ్రామ పంచాయతీలో ఇంటి నెంబర్ వచ్చే పరిస్థితి లేదని దీనిని దృష్టిలో పెట్టుకొని. డ్రైనేజీ నిర్మాణంలో ఇండ్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రోడ్డు సెంటర్ నుంచి 22 అడుగులు పెట్టి డ్రైనేజీ నిర్మించాలని గ్రామస్తులంతా ఏకగ్రీవంగా తీర్మానించి సంతకాల సేకరణ చేశారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి అంకిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా డ్రైనేజీ నిర్మాణం చేపడతామన్నారు. ఇదే విషయాన్ని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, అలాగే మంత్రుల దృష్టికి తీసుకెళ్లి ఎవరికి ఇబ్బంది లేకుండా డ్రైనేజీ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు, సుమారు 150 మంది గ్రామస్తులు పాల్గొన్నారు.



# రైతు భరోసా పథకం ప్రతి రైతుకు అందించాలి



బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్ )-ప్రభుత్వం ప్రకటించిన రైతు భరోసా పథకాన్ని రైతులందరికీ వర్తింపజేయాలని సోమవారం రైతుల సూచనలు సలహాల మేరకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా సహకార అధికారి ఎస్ డి ఖుర్షీద్ ఏడిఏ తాతారావు హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు భరోసా పథకం కొరకు రైతుల నుండి అభిప్రాయ సేకరణ తీసుకొని ప్రభుత్వానికి, జిల్లా ఉన్నదికారులకు తెలియజేస్తామన్నారు. మండలంలో సహకార పరపతి సంఘం లో వేలాది మంది రైతులు పట్టా పాస్ పుస్తకాలతో పాటు పహాని నకలు పెట్టి వ్యవసాయ రుణాలు తీసుకున్నారని వారు తెలిపారు. రుణాలు పొందిన వారందరికీ ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని ఓవర్తింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటి ఉపాధ్యక్షులు ఆవుల నాగి రెడ్డి మానిటరింగ్ అధికారి టి సుజాత, డిసిసిబ్యాంకు మేనేజర్ వసుమతి, మండల అగ్రికల్చర్ అధికారి ఆర్. శంకర్, ఏఈఓ ప్రసాద్, ఎంపీ బంజర్ ఏఈఓ వైష్ణవి సొసైటి డైరెక్టర్లు బొల్లు రవి కోడి లింగయ్య బత్తుల రామకొండ రెడ్డి , కుందూరు పెద్ది రెడ్డి , తోకల అనిత , మేడ్గం రామి రెడ్డి, బోడ గోపినాద్, ఉండేటి గోవర్ధన్ , సొసైటీ సీఈఓ ప్రసాద్, తిరుపతిరెడ్డి, ఉమర్ రైతులు సంఘ సిబ్బంది పాల్గోన్నారు.



# ఉపాధ్యాయులు మస్తాన్ వలిని సన్మానించిన ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) - ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియలో భాగంగా దమ్మపేట జిల్లా పరిషత్ పాఠశాల నుండి గండుగులపల్లి పాఠశాలకు బదిలీపై వెళ్లిన షేక్ మస్తాన్ వలి, విజయశేఖర్ రెడ్డి, షేక్ సైదులు, అరుణ, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను గండగులపల్లి పాఠశాల ఉపాధ్యాయులు, మండల ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ క్రమంలోనే గండుగులపల్లి జిల్లా పరిషత్ పాఠశాల నుండి బదిలీ అయి వేరే పాఠశాలకు వెళ్లిన ఉపాధ్యాయులను వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సోయం ప్రసాద్, మండల కాంగ్రెస్ నాయకులు ఎర్రా వసంతరావు, మడకం రాజేష్, నోడల్ ఆఫీసర్ జగపతి, ఎంఈఓ కీసరి లక్ష్మి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# పేద కుటుంబానికి పెద్ద కష్టం...

**-విధి ఆ కుటుంబ పెద్ద దిక్కుని అనారోగ్య రూపంలో వెంటాడింది**
**- దాతలు స్పందించండి**
**- వైద్య సేవలు నిమిత్తం సహాయం అందించాలని కోరుతున్నా ఓ అర్ధాంగి**



అశ్వాపురం ,సూర్య(మేజర్ న్యూస్)- పేద కుటుంబానికి పెద్ద కష్టం...! ఆ ఇంటి యజమాని రెక్కాడితేనే ఆ కుటుంబం డొక్క నిండేది...!! అనుకోని రూపంలో విధి ఆ కుటుంబ పెద్ద దిక్కుని అనారోగ్య రూపంలో వెంటాడింది.... ఒకపక్క పక్షవాతం మరో పక్క గుండెజబ్బు రావడంతో మంచానికె పరిమితమైన తన భర్తకు వైద్యం చేయించే ఆర్థిక స్థోమత లేక విలవిల లాడుతుంది ఆ అర్ధాంగి .... ఆ కుటుంబానికి పూట గడవడం తలకు మించిన భారమవుతుంది..!! లక్షలు ఖర్చుపెట్టి వైద్యం చేయించలేక నిస్సహాయ స్థితిలో ఆ కుటుంబం సహాయం కోసం ఎదురుచూస్తోంది...!! లక్షలు పెట్టి వైద్యం చేయించే స్తోమత లేక విలవిలలాడుతున్నారు. ఎవరైనా దాతలు స్పందించి వైద్య సేవలు నిమిత్తం సహాయం అందించాలని కోరుతున్నారు....!! అశ్వాపురం మండలం మొండికుంట గ్రామానికి చెందిన దండి లింగయ్య మొదటి నుండి వ్యవసాయ కూలీ పనులకు వెళ్లేవాడు లింగయ్య దంపతులకు ఇద్దరు అమ్మాయిలే దంపతులిద్దరూ కూలీనాలీ చేసి కొద్ది మొత్తంలో అప్పులు చేసి ఇద్దరమ్మాయిలకు తనకు ఉన్నంతలో వివాహాలు చేశారు. ఇద్దరమ్మాయిల పెళ్లిలు చేశామని ఊపిరి పీల్చుకొని సంతోషపడే లోపే ఆ ఇంటి యజమాని లింగయ్యకు పక్షవాతం గుండె జబ్బు రూపంలో వీధి వక్రీకరించింది. కూలికి వెళ్లి కుటుంబాన్ని వెల్లదీసే ఆ కుటుంబానికి పెద్ద కష్టం వచ్చి పడింది. అసలే పేద కుటుంబం లక్షలు పెట్టి వైద్యం చేయించలేక మంచానికి పరిమితమైన భర్తను కండ్ల ముందే చూసుకుంటూ కుమిలిపోతుంది లింగయ్య భార్య... నిస్సహాయ స్థితిలో సహాయం కోసం ఎదురుచూస్తుంది. మానవత్వంతో మీరు అందించే చిన్న సహాయం ఆ కుటుంబానికి దిక్కు చూపిన వారు అవుతారు.. సహాయం అందించే దాతలు ఫోన్ పే నెంబర్-8688359072 ఎకౌంట్ నెంబర్ :7301847297-2 ద్వారా సహాయం అందించి తన భర్తను కాపాడండి అని ఆ అర్ధాంగి వేడుకుంటుంది.

## పురుగుమందు సేవించి ఎస్ఐ శ్రీనివాస్ ఆత్మహత్యాయత్నం



కొత్తగూడెం క్రైమ్, సూర్య, (మేజర్ న్యూస్) - అశ్వారావుపేట పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా పనిచేస్తున్న శ్రీరాముల శ్రీనివాస్ పురుగుల మందు సేవించి ఆత్మహత్యాత్నంకు పాల్పడ్డారు. ఆదివారం ఉదయం స్థానిక పోలీస్ స్టేషన్ నుండి బయటకు వెళ్ళిన ఆయన సాయంత్రం వరకూ తిరిగి రాకపోవడంతో కొందరు సిబ్బంది ఆయన మొబైల్‌కు ఫోన్ చేసిన అందుబాటులోకి రాలేదు. దీంతో కంగారు పడిన సిబ్బంది స్థానిక సిఐ జితేందర్ రెడ్డికి సమాచారం అందించారు. పోలీస్‌లు ఎస్ఐగా ఫోన్ లోకేషన్ ట్రాప్ చేయగా మధ్యాహ్నం 1.30 ప్రాంతంలో అశ్వారావుపేట మండలంలోని తిరుమలకుంట అటవీ ప్రాంతంలో స్విచ్‌ఆఫ్ అయినట్లు గుర్తించారు. అప్పటి నుండి ఆయన కోసం ప్రయత్నించినా రాత్రి 11గంటల వరకూ ఆచూకి లభ్యం కాకపోవడంతో ఆందోళన మరింత పెరిగింది. ఈ నేపథ్యంలో ఎస్ఐ శ్రీరాములు మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం అందింది. అశ్వారావుపేట నుండి వెళ్ళిన ఎస్ఐ శ్రీనివాస్ మహబూబాబాద్‌లోని వ్యవసాయ మార్కెట్ సమీపంలో పురుగుల మందు త్రాగి అనంతరం 108కు ఫోన్ చేసి తాను పురుగుల మందు త్రాగానని సమాచారం ఇచ్చారు. దీంతో అక్కడకు చేరుకున్న వారు పోలీస్‌ల సహకారంతో ప్రభుత్వవైద్యశాలలో ప్రథమ చికిత్స నిర్వహించి అనంతరం వరంగల్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఆయన ఆత్మహత్యాయత్నంకు కారణం తెలియరాలేదు.

## ఘనంగా డాక్టర్స్ డే



గుండాల, సూర్య (మేజర్ న్యూస్) – గుండాల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు సోమవారం ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ మనిష్ రెడ్డిని పట్టు శాలువాతో వైద్య సిబ్బంది సన్మానించారు. ఈ సందర్భంగా క్లస్టర్ హెల్త్ ఆఫీసర్ శ్రీహరి మాట్లాడుతూ.. తల్లి మనకు జన్మనిస్తే వైద్యులు పునర్జన్మనిస్తారని అన్నారు. అలాగే ఏజెన్సీ గుండాల మండలంలో డాక్టర్ అందించిన సేవలను వారు కొనియాడారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఒకే ఒక్క డాక్టర్ ఉండి ఏకతాటిపై ఆసుపత్రి సిబ్బందిని వైద్య సేవలలో పూర్తి భాగస్వాములు చేస్తూ సంవత్సరానికి పైబడి మండలంలో ప్రజలకు డాక్టర్ అందిస్తున్న మెరుగైన వైద్య సేవలను వారు గుర్తు చేశారు. మునుముందు మరి ఎంతో వైద్య సేవలందించి ప్రజల మన్ననలు పొందడంతో పాటు మండలానికి పేరు ప్రఖ్యాతలు తెచ్చి పెట్టాలని వారు కోరారు. అనంతరం డాక్టర్ చే కేక్ కట్ చేపించారు. ఈ కార్యక్రమంలో హెచ్ వి పద్మ, ఎంటీ ఎస్ సత్యం, ఎల్టి రమేష్, ఏఎన్ఎంలు భువనేశ్వరి, అరుణ, కమల, అనసూయ, ధనమ్మ, మీనా. హెల్త్ అసిస్టెంట్లు, రాఘవులు, రమేష్, బిక్షు, ఎంఎల్ హెచ్ పి మౌనిక, సంగీత, డీఈవో సత్తిబాబు,108 ఈ ఎం టీ కృష్ణవేణి, 102 పైలెట్ విజయ్, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే తాటి కి పుట్టినరోజుకు శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు,స్నేహితులు...



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) – అశ్వరావుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, మాజీ ట్రైకర్ చైర్మన్, స్నేహశీలి, తాటి వెంకటేశ్వర్లు పుట్టినరోజు సందర్భంగా సోమవారం పలువురు రాజకీయ ప్రముఖులు, ఆయన స్నేహితులు, నియోజకవర్గంలోని పలు గ్రామాల నాయకులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలు గ్రామాలలో ఆయన అభిమానులు భారీ కేకులను కట్ చేసి మాజీ ఎమ్మెల్యే తాటికి ఘనంగా అభినందనలు తెలిపారు. రాబోవు కాలంలో ఇటువంటి పుట్టిన రోజులు ఎన్నో జరుపుకోవాలని అభిమానులు ఆకాంక్షించారు..

## మండల కేంద్రంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం

**-ప్రధాన రహదారి రోడ్లపై నిలుస్తున్న వర్షపు నీరు**
**-కోట్ల రూపాయల డిఎంటీఎఫ్ నిధులు డ్రైనేజ్ పాలు**



జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్)- మండల కేంద్రంలోని ప్రధాన రహదారి రోడ్లన్నీ చిన్న వర్షానికే నీళ్లు నిలిచి జలమయమై అధ్వానంగా కనిపిస్తున్నాయి.రోడ్లకి ఇరువైపులా నీరు నిలిచి బస్సు ప్రయాణం చేయడానికి వచ్చే వారు ద్విచక్ర వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. మండల కేంద్రంలో ప్రధాన రహదారికి ఇరువైపులా డ్రైనేజ్ లు నిర్మించినా వర్షపు నీరు డ్రైనేజీల్లోకి వెళ్లేందుకు ఏర్పాటు చేయలేదు. రోడ్లు,భవనాల శాఖ అధికారుల పర్యవేక్షణలో డిస్ట్రిక్ట్ మినరల్ ట్రస్ట్ ఫండ్ (టీఎంటీఎఫ్ )నిధులతో నిర్మించిన డ్రైనేజీలు పిచ్చిచెట్లు,ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోయింది. నివాసాల్లో వాడుకున్న నీరు డ్రైనేజీల్లో నిలిచి దుర్గంధం వెదజల్లుతుంది. మండల కేంద్రం ప్రధాన రహదారిని రోడ్డు విస్తీర్ణ పనుల్లో భాగంగా నాలుగు లైన్ ల రహదారిగా కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మించిన డ్రైనేజ్‌లోని మురుగు నీరు ఎటు వెళ్లే మార్గం లేక నిలిచిపోయి కంపుకొడుతోంది. భద్రాద్రి జిల్లాకు గతంలో కలెక్టర్ గా బాధ్యతలు నిర్వహించిన దూరిశెట్టి అనుదీప్ జిల్లా సరిహద్దు మండల కేంద్రాన్ని సుందరీకరించాలని డిస్ట్రిక్ట్ మినరల్ ట్రస్ట్ ఫండ్ నుంచి రూ 5.22 కోట్ల నిధులను మంజూరు చేశారు. అందుకు సంబంధించిన పనుల్లో భాగంగా రెండు కిలోమీటర్ల మేర నిర్మాణ పనులు ఆర్ అండ్ బి అధికారులు చేపట్టారు. పనుల్లో భాగంగా నాలుగు లైన్ల రహదారి, ఇరువైపులా సైడ్ డ్రైనేజీ నిర్మించారు. పనులు ప్రారంభ సమయంలో ఆర్ అండ్ బి అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో డ్రైనేజీ నిర్మించిన కొన్ని రోజులకే నాలుగు లైన్ల రోడ్డు ప్రారంభం వద్ద నుంచి సాయిబాబా ఆలయం వరకు సుమారు 150 మీటర్ల మేర కూలిపోయింది. సదరు గుత్తేదారు హుటాహుటిన మరమ్మతులు చేపట్టినా అవి అంతంత మాత్రంగానే కనిపిస్తున్నాయి. లక్షలాది రూపాయలతో మండల కేంద్రంలో ప్రజలకు అవసరార్థం నిర్మించిన పనులు ప్రజలు ఆశించిన ఫలితం ఇవ్వడం లేదని ప్రజలు భావిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వర్షపు నీరు రోడ్లపై నిల్వకుండా డ్రైనేజీల్లో వెళ్లే ఏర్పాటు చేయాలని, డ్రైనేజీల్లో పేరుకుపోయిన వ్యర్థాలను, పిచ్చి మొక్కలను తీయించి మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## వైద్యో నారాయణో హరి

**-డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల**



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- వైద్యులు దేవునితో సమానమని, ప్రాణాలను కాపాడే దేవుళ్ళను గౌరవించడం మన కర్తవ్యం అని డిసిఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. సోమవారం డాక్టర్స్ డే సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్స్ కు శుభాకాంక్షలు తెలిపారు. కొత్వాల కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. శాలువా, బొకే లతో డాక్టర్లను సన్మానించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ కరోనా సమయంలో డాక్టర్లు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వేలాదిమంది రోగులను బ్రతికించారన్నారు. సమాజంలోని అందరు డాక్టర్లను గౌరవించే విధంగా ఉండాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ముక్కంటేశ్వరరావు, డాక్టర్ సోమరాజు దొర, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, ఎల్‌డిఎం కోఆర్డినేటర్ బద్ది కిషోర్, జిల్లా లేబర్ సెల్ చైర్మన్ సాదం రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు కాల్వ భాస్కర్ రావు, కాపర్తి వెంకటాచారి, దొప్పలపూడి సురేష్, హెచ్ మధు, భూక్యా గిరి ప్రసాద్, భువన సుందర్ రెడ్డి, మైనేని వెంకటేశ్వరరావు, శనగ రామచందర్ రావు, మస్నా శ్రీనివాసరావు, దారా చిరంజీవి, పులి సత్యనారాయణ, వసుమల్ల సుందర్ రావు, ఎస్ కే చాంద్ పాషా, గొడ్ల మోహన్ రావు, సూర్య కిరణ్, అజ్మీరా రమేష్, గంధం నర్సింహారావు, బానోత్ బాలాజీ, ఎటూరి రామారావు, నల్లమల్ల సత్యం, కిలారి నాగ మల్లేశ్వరరావు, మాలోత్ కోటి నాయక్, రోశయ్య చౌదరి, కరుటూరి శేఖర్, కొత్తపల్లి రవి, డిష్ ప్రసాద్, బ్యాంకు చారి, ఒలపల్లి రాంబాబు, భట్టు వీరు, జయంత్, సీతయ్య, కైలాష్, భూక్యా కళ్యాణ్, వీరస్వామి, రామచంద్రన్న, శెట్టి నర్సింహారావు, రేగులగడ్డ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి రూ.450.00కోట్లు

**- కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధికి మరో రూ.72.86కోట్లు మంజూరు**
**-నగరాలకు ధీటుగా అభివృద్ధి చేసి చూపెడతా**
**-నియోజకవర్గ అభివృద్ధికి అన్నివిధాలా సహకరిస్తున్న మంత్రివర్గం**
**-మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



కొత్తగూడెంటౌన్ ,సూర్య (మేజర్ న్యూస్)- కొత్తగూడెం పట్టణంలో త్రాగునీటి సమస్య పరిస్కారంకోసం రూ.128.48కోట్లు, విద్యానగర్ కాలనీలో డ్రైన్ల నిర్మాణానికి రూ.4కోట్ల నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులను రాష్ట్ర మంత్రులతో శంకుస్థాపన చేసుకున్న అనతికాలంలో ఔటర్ రింగు రోడ్డు నిర్మాణానికి రూ.450కోట్ల నిధులు మంజూరయ్యాయని, ఇతర అభివృద్ధి పనులకు మరో రూ.72.86కోట్ల మంజూరు లభించిందని ఇది కొత్తగూడెం నియోజకవర్గ చరిత్రలోనే సువర్ణ అధ్యాయమని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు వెల్లడించారు.సోమవారం సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఇందుకు సంబందించిన వివరాలు వెల్లడించారు. కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలకు అనిశెట్టిపల్లి జాతీయ రహదారి 930పి నుంచి పాల్వంచ వరకు సర్వారం సర్వారం, రామవరం, జగన్నాధపురం మీదుగా 30వ జాతీయ రహదారిని కలుపుతూ 25కిలోమీటర్ల ఔటర్ రింగు రోడ్డు రహదారి నిర్మాణానికి రూ.450కోట్లు మంజూరయ్యాయని, ఈ రహదారి నిర్మాణంతో జంట పట్టణాలకు ట్రాఫిక్ సమస్య పూర్తిగా తీరనుందని అన్నారు. భద్రాచలం పట్టణం వద్ద విజయవాడ-జగ్దల్పూర్ 30వ జాతీయ రహదారిని సుమారు 7కిలోమీటర్ల మేర అభివృద్ధి చేసేందుకు రూ.50కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఎదురుగా పాదచారులు దాటుటకు ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.2.64కోట్ల మంజూరు లభించిందని, అదేవిధంగా విజయవాడ-జగ్దల్పూర్ 30వ జాతీయ రహదారిలో కిన్నెరసాని నదిపై వంతెన నిర్మాణానికి రూ.20.22 కోట్లకు మంజూరు లభించిందని తెలిపారు. మంజూరైన పనులు పూర్తయితే కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలు నగరాలకు ధీటుగా అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. గడిచిన ఏడునెలల్లోనే కొత్తగూడెం నియోజకవర్గానికి వివిధ పథకాల రూపంలో కోట్లాది రూపాయల నిధుల వర్షం కురిసింది, ఇదే స్ఫూర్తితో కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యకు శాశ్వత పరిస్కారం లబించేవిదంగా శక్తివంచన లేకుండా కృషిచేస్తానని స్పష్టం చేశారు. నియోజకవర్గ అభివృద్ధి విషయంలో మంత్రివర్గం సంపూర్ణ సహాయ, సహకారాలు అందిస్తోందని తెలిపారు.ఈ విలేకర్ల సమావేశంలో సిపిఐ, సీపీఎం జిల్లా కార్యదర్శులు ఎస్ కే సాబీర్ పాషా, అన్నవరపు కనకయ్య, కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, కొండా వెంకన్న, టిడిపి జిల్లా నాయకులు నల్లమల వేణు, శరత్, డిసిసిబి చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, సిపిఐ జిల్లా నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, వి.పూర్ణచందర్ రావు, కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, జక్కుల రాములు, నూనావత్ గోవిందు, యూసుఫ్, నేరెళ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం క్లబ్ లో మెగా జాబ్ మేళా









కొత్తగూడెంటౌన్ ,సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణా సొసైటీ ఫర్ ట్రైనింగ్ అండ్ ఎంప్లాయిమెంట్ ప్రమోషన్ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా యువజన, క్రీడల శాఖ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వారి ఆధ్వర్యం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించటం కొరకు పట్టణపరిధిలోని కొత్తగూడెం క్లబ్ లో సోమవారం మెగా జాబ్ మేళా నిర్వహించటం జరిగినది. ఈ జాబ్ మేళాను కొత్తగూడెం క్లబ్ లో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు , జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కొత్తగూడెం శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని అందరు నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే జాబ్స్ వచ్చిన యువత మంచిగా జాబ్ చేసుకొని ఇంకా ముందు ముందు మంచి పోసిషన్ కి వెళ్ళాలని యువతకి సూచించారు. ఎస్సెస్సి, ఇంటర్ మీడియట్, డిప్లొమా, బి.ఇ, డిగ్రీ, బి.టెక్, ఎంటెక్, ఎంబిఏ, ఎంసీఏ, ఎంసియస్, బీఫార్మసి, ఎంపార్మసి, హెూటల్ మేనేజ్ మెంట్, కోర్సులలో చదివి నిరుద్యోగులైన వారు ఈ జాబ్ మేళా లో 2450 మంది రిజిస్ట్రేషన్ చేసుకొని ఇంటర్వ్యూ లకు హాజరు అయ్యారు. ఈ జాబ్ మేళాలో సుమారుగా 60 ప్రముఖ ప్రైవేట్ కంపనీలలో 603 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగినది.928 మందికి తదుపరి ఇంటర్వ్యూ కి ఎంపిక చేయగా మొత్తంగా 1531 మందిని ఈ జాబ్ మేళా లో ఎంపిక చేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కాపు సీతామాలక్ష్మి, మున్సిపల్ కౌన్సిలర్లు, జిల్లా ఉపాధి కల్పనాధికారి విజేత, జిల్లా యువజన, క్రీడల అధికారి కే సంజీవరావు, సూపరింటెండెంట్ ఆర్.ఉదయ్ కుమార్, సిబ్బంది తిరుమల రావు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

## ప్రేక్షకుల ప్రాణాలతో చెలగాటం

**-ప్రహరీ నిర్మాణం లేని పరమేశ్వరి దియేటర్ వెనుకభాగం**
**-వర్షాకాలంలో సినిమా ప్రేమికులకు తప్పని తిప్పలు.**





లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్) - లక్ష్మీదేవిపల్లి మండలం ప్రశాంతి నగర్ గ్రామ పంచాయతీలో గల పరమేశ్వరి సినిమా హాలు ప్రహరీ గోడ నిర్మాణంలో దియేటర్ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహారిస్తుంది. నిత్యం సినిమా ప్రేమికులు వందల సంఖ్యలో సినిమా చూడడానికి వస్తుంటారు. టికెట్ పై నిర్వహకులకు ఉన్న శ్రద్ధ ప్రహరీ గోడ నిర్మించడంలో లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ దియేటర్ మూర్రేడు వాగుకు అనుకుని ఉండడం చెత వరదల వలన సినిమా హాలు వెనుక భాగం గతంలో కొట్టుకొని పోవడం, ప్రహరీ పూర్తిగా నెలమట్టమవడం జరిగింది. ఈ విషయం పై యాజమాన్యం ఏళ్ళ తరబడి నిర్లక్ష్యంగా వ్యవహారిస్తూ వస్తుంది. ప్రస్తుతం వర్షకాలం కావడంతో హలుకు వెళ్ళాలి అన్న ప్రేక్షకులు భయంతో వెళ్ళకలేక పోతున్నారు. సరైనా మరుగుదొడ్లు లేక శుభ్రంగా లేకపోవడంతో వెనుక కాలిగా వున్నా ప్రదేశాల్లో బహిరంగంగా విసర్జన చేస్తూ వస్తున్నారు వెనుక గల ప్రాంతం పూర్తిగా ఎత్తు మీద ఉండడం వలన ఏదయినా ప్రమాదం సంభవిస్తుందని సినీ సందర్శకులు వాపోన్నారు.ఏదైనా ప్రమాదం సంభవిస్తే దానికి బాధ్యత ఎవరు వహిస్తారు స్థానిక తహసీల్దారా లేక పంచాయితీ నిర్వహణ అధికారి బాధ్యత వహిస్తారా అని వక్తలు పేర్కొంటున్నారు.ఇప్పటికయిన పంచాయతీ అధికారులు, స్థానిక తహసీల్దర్ స్పందించి యాజమాన్యం పై ప్రహరీ నిర్మాణం చెపించే దిశగా అడుగులు వేయాలని వారు కోరుకుంటున్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**-అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్**

కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్) - ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతో కలిసి అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారా నికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని పరిష్కారాన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులందరూపాల్గొన్నారు.





# పోడు సాగు రైతులకు భూమిపై హక్కు కల్పించాలి

-పోడు సాగు దారుల కు అటవీ చట్టం ప్రకారం పట్టాలు పంపిణీ చేయాలి..
- పొడి సాగుదారులపై అటవీ అధికారులు పెట్టిన కేసులను వెంటనే రద్దు చేయాలి..
-గుత్తి కోయ ఆదివాసీలను ఎస్టీలుగా గుర్తించాలి...
-వారి అభివృద్ధి కి ప్రభుత్వం కృషి చేయాలి...
-సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ డిమాండ్...





భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా పోడు భూమి సాగు చేసుకుంటున్న ఫోడు రైతుల కు భూమిపై హక్కు కల్పించి అటవీ హక్కుల చట్ట ప్రకారం పోడు పట్టాలు పంపిణీ చేయాలని పోడు భూములకు సాగునీరు సౌకర్యం కల్పించాలని పోడు రైతులపై అటవీ అధికారులు పెట్టిన కేసులు వెంటనే వెనుకకు తీసుకోవాలని, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, సిపిఐ ఎంఎల్ మాసులైన పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి రంగారెడ్డి, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భద్రాచలం పట్టణంలో బ్రిడ్జి సెంటర్ నుండి సినిమా హాల్ ,ఉదయ్ భాస్కర్ రోడ్ అంబేద్కర్ సెంటర్,పాత మార్కెట్ మీదగా ఐటిడిఏ కార్యాలయం వరకు పోడు రైతులు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఐటీడీఏ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య సిపిఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా కార్య దర్శి కచ్చల రంగారెడ్డి ప్రసంగించారు. పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం అటవీ హక్కుల చట్ట ప్రకారం పోడు సాగు రైతులందరికీ పట్టాలు ఇస్తానని నమ్మించి ఇవ్వకుండ గిరిజన గుతకోయ ఆదివాసి ప్రజల ఎడల వివేక్షత చూపించి కెసిఆర్ మోసం చేశాడని విమర్శించారు. గుత్తి కోయ ఆదివాసుల గ్రామాలకు రహదారి మంచినీరు, సాగు, త్రాగు నీరు, కరెంటు, విద్య ,వైద్యం ఉపాధి కల్పించాలని వారి గ్రామాలను రెవెన్యూ గ్రామాలుగా ఏర్పాటు చేయాలని, ఎస్టీలుగా గుర్తించి పై చదువులకు ,ఉద్యోగాలకు ఎన్నికల్లో పోటీ చేసే వెసులుబాటు కల్పించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించి వారికి సబ్సిడీ వర్తింప చేయాలని వారు కోరారు. టిఆర్ఎస్ సర్కార్ ఆదివాసులకు మాత్రమే పట్టాలిస్తామని ప్రకటించి పోడు సాగు రైతులు మూడు లక్షల ఎకరాలకు దరఖాస్తు చేసుకోగా 50వేల మంది రైతులకు ఒక లక్ష యాభై వేలు ఎకరాల భూమికి పట్టాలిచ్చి చేతులు దులుపుకుందని ద్విజమెత్తారు. అటవీ అధికారులు పోడు సాగు రైతులకు పట్టాలు లేవనే పేరుతో సాగుదారులను ట్రాక్టర్ల తో దున్న రాదని, విద్యుత్ బోర్లు వాడరాదని బెదిరిస్తున్నారని ఆరోపించారు. గొత్తి కోయ ఆదివాసీల సాగును అడ్డుకుంటు బెదిరింపులకు పాల్పడుతున్నారని,



ములకలపల్లి మండలంలోని రాసన్న గుట్ట గ్రామంలో జెసిబిలు తెచ్చి దాడి చేసి సాగు భూమిని జూన్ 7న లాక్కున్నారని, గత ఏడాది 70 ఎకరాల భూమిని పొడు భూమి సాగు రైతుల పై దాడులు నిర్వహించి బలవంతంగా అటవీ అధికారులు లాక్కున్నారని గుర్తు చేశారు. ఇది దుర్మార్గమైన చర్య అని అన్నారు. కాంగ్రెస్ సర్కార్ పోడు భూమి సాగు రైతులపై అటవీ అధికారులు చేస్తున్న దాడులు, బెదిరింపులు, ఆపాలని, జిల్లాలో అర్హులైన పోడు భూమి సాగు రైతులకు పోడు పట్టాలు పంపిణీ చేసి గొత్తి కోయ ఆదివాసి అభివృద్ధికి రాజ్యాంగబద్ధంగా రావలసిన హక్కులు కల్పించడానికి చోరవ చుపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జి ప్రభాకర్, నూప భాస్కర్ ,కంగాల కల్లయ్య పోతుగంట లక్ష్మణ్, తోడెం దుర్గమ్మ, మాచర్ల సత్యం, మధుసూదన్ రెడ్డి, భద్రాచలం డివిజన్ నాయకులు సాయన్న చరణ్, మునిగిల శివ ప్రశాంత్, పాలెం చుక్కయ్య, సుజాత, శాంతక్క మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# దశదిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) – మండలపరిధిలోని జగన్నాధపురం సిపిఐ నాయకులు సుంకర రంగారావు అన్నయ్య సుంకర వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం వారి దశదిన కర్మ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. వారితో పాటు నివాళులర్పించిన వారు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, సిపిఐ పాల్వంచ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు వంగ వెంకట్, ఉప్పు శెట్టి రాహుల్, అన్నారపు వెంకటేశ్వర్లు, వైయస్ గిరి, వేములపల్లి రాజశేఖర్, లక్ష్మీదేవిపల్లి మాజీ సర్పంచ్ విజయ్, తదితరులు నివాళులర్పించారు.

# దొడ్డు కొమరయ్య వర్ధంతి సభను ప్రదర్శననుజయప్రదం చేయండి.



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)– భూమి సమస్యను తన ఆజెండా పైకి తెచ్చిన దొడ్డు కొమరయ్య 78వ వర్ధంతి ప్రదర్శన, సదస్సు ఖమ్మంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో ఈనెల 4న నిర్వహించబడునని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని న్యూడెమోక్రసీ టేకులపల్లి మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి .ప్రసాద్ కోరారు. సోమవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. నిజం రాచరిక భూస్వామ్య వ్యవస్థ పునాదివినగా ఉన్న ఆ రోజుల్లోనే, తెలంగాణ సాయుధ పోరాటం నిర్వహించి, భూములను భూస్వాముల చేతుల్లోంచి, ప్రజలకు పంచి పెట్టడంలో ప్రధాన పాత్ర పోషించి తెలంగాణ సాయుధ పోరాటం తొలి అమరవీరుడిగా దొడ్డి కొమరయ్య చరిత్రలో నిలిచిపోయారన్నారు. 76 ఏళ్ల స్వతంత్ర భారతంలో ఇంకా భూమి సమస్య అలానే ఉందని ,భూమి సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫ్లవం చెందాయన్నారు. ఇంకా భూమి భుక్తి విముక్తి కోసం పోరాటాలు సాగుతూనే ఉన్నాయని వారన్నారు. 1946 నుండి 52 వరకు సాయుధ పోరాటంలో 4,000 మంది ప్రాణాలు కోల్పోయారని, 2000 గ్రామాలు ప్రజారాజ్యాన్ని ఏర్పాటు చేసుకున్నాయని 10 లక్షల ఎకరాల భూములను ప్రజలు స్వాధీన పరుచుకున్నారని కుల మతాల కతీతంగా ప్రజలు ఐక్యమై ఈ పోరాటం కొనసాగించారని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతు కూలీ సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఎట్టి నరసింహారావు, గుగులోతు రామచందర్ ,నాయకులు ధరావత్ వెంకన్న, కోడం రవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

**– వైద్యులను సత్కరించిన వైద్య సిబ్బంది**

చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) – జాతీయ వైద్యుల దినోత్సవాన్ని మండల వైద్య సిబ్బంది ఘనంగా నిర్వహించారు. సోమవారం చంద్రుగొండ మండల వైద్య ఆరోగ్య కేంద్రంలో జాతీయ వైద్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల వైద్యాధికారి నీ డాక్టర్ కనకం తనూజా, హెూమియోపతి వైద్యులు ప్రవీణ్ కుమార్, ను ఏఎన్ఎంలు, ఆసుపత్రి సిబ్బంది, ఆశాలు, శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మహమ్మారి కరోనా వైరస్ సోకి ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నప్పటికీ వైద్యులు నిర్భయంగా నిలబడి వైద్య సేవలు అందించి ఎంతోమంది ప్రాణాలను కాపాడారన్నారు. అదే సమయంలో ఎంతోమంది వైద్యులు కూడా కరోనాసోకి మృతి చెందటం జరిగిందన్నారు. ముఖ్యంగా పేదవారికి వైద్య సేవలు అందించడంలో వైద్యుల పాత్ర కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ఇమామ్, పద్మ, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఫార్మసిస్ట్ లక్ష్మి, స్టాఫ్ నర్సులు లావణ్య, రమాదేవి, ఏఎన్ఎంలు ఉదయ్ కుమారి, పద్దం భవాని, సిస్టర్స్ రమణమ్మ, రాధ, పుల్లమ్మ , ఎల్ టి కిరణ్, 102 సాయి, ఆశాలు పుణ్యావతి, కుమారి, తదితరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**–డాక్టర్ వెంకటేశ్వరావు**



జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్) మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అనంతారం గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ వెంకటేశ్వరరావు హెల్త్ క్యాంపు నిర్వహిచారు. క్యాంపులో గ్రామస్తులకు వర్షాకాలం వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జలుబు, దగ్గు, ఒళ్ళునొప్పులు ,జ్వరం ఉన్న వారికి వైద్యం చేసారు. రెండు మూడు రోజుల నుంచి జ్వరంతో బాధపడే వారు ప్రాథమిక వైద్య కేంద్రంలో వైద్యం చేయించుకోవాలని సూచించారు. 72మందికి వైద్య పరీక్షలు చేయడం జరిగిందని, వీరిలో 7మందికి రక్తం నమూనాలు సేకరించడం జరిగిందని తెలిపారు. సీజనల్ వ్యాధులపై, శానిటేషన్ పై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సావిత్రి, కృష్ణ,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# డాక్టర్లు భగవంతునితో సమానం

**–భద్రాచలం పట్టణ ప్రముఖ సమాజ సేవకులు లయన్ మాధవరెడ్డి**



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) – ప్రాణం పోసే శక్తి ఆ భగవంతునికి ఉన్నా... ఓ మానవుడిగా ఆ ప్రాణాన్ని నిలబెట్టే శక్తి మాత్రం డాక్టర్లకు మాత్రమే ఉందని భద్రాచలం పట్టణ ప్రముఖులుసమాజ సేవ కులు లయన్ మాధవరెడ్డి అన్నారు. వైద్యవృత్తి ఎంతో పవిత్రమైందని, దేవుళ్ల తరువాత ప్రజలు మొక్కేది కేవలం డాక్టర్లకే అన్నారు. వైద్యులు అంకితభావంతో ప్రజలకు వైద్య సేవలు అందించాలని కోరారు. ప్రజల అభిమానాన్ని పొందాలని, వృత్తిని దైవంగా భావించి సనగక సహనముతో ప్రజల వ్యాధులను గుర్తించి వారి ప్రాణాలు నిలబెట్టకు నిత్యం కృషి చేయాలని కోరారు.

# రైతు భరోసా పథకం ప్రతి రైతుకు అందించాలి





టేకులపల్లి సూర్య (మేజర్‌న్యూస్) – రైతు భరోసా పథకం ప్రతి రైతుకు ప్రభుత్వం అందజేయాలని ప్రాథమికవ్యవసాయ సహకార సంఘం లి.,బేతంపూడి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు భరోసా పథకాన్ని టేకులపల్లి మండలం సుకాలబోడు రైతు వేదిక లో సోమవారం రైతులు అభిప్రాయపడ్డారు. ఇటివల ప్రభుత్వం ప్రకటించిన రైతు భరోసా పథకం పై రైతుల సూచనలు, సలహాల నిమిత్తం ప్రత్యేక మహాజన సభ సమావేశం సొసైటి చైర్మన్ లక్కినేని సురేందర్ రావు అధ్యక్షతన ఏర్పాటు జరిగింది. ఈ మహాజన సభ సమావేశంలో వ్యవసాయ అధికారి వి.బాబురావు మాట్లాడారు. జిల్లాలోని రైతుల నుండి రైతు భరోసా పథకంపై అభిప్రాయలు సేకరించి, అట్టి అభిప్రాయలను ప్రభుత్వమునకు పంపుతామని, కావున రైతులు "రైతు భరోసా పథకము పై సూచనలు, సలహాలు తెలియజేయాలని కోరారు. అనంతరం సొసైటి చైర్మన్ లక్కినేని సురేందర్ రావు మాట్లాడారు.రైతు భరోసా పథకం పై రైతుల సలహాలను రికార్డు చేసి ప్రభుత్వమునకు పంపుతామని ,రైతుల అభిప్రాయలను గౌరవీస్తామని, అర్హత కలిగిన ప్రతి రైతుకు రైతు భరోసా పథకం వర్తింపచేయాలని తెలియజేసారు.ఈ ప్రత్యేక మహాజన సభలో సొసైటి డైరెక్టర్లు, రైతులు తెలియజేసిన అభిప్రాయలను రికార్డు చేసి ప్రభుత్వమునకు పంపిస్తామని తెలిపారు. సంఘ సభ్యులు అందరు ఏకగ్రీవంగా రైతు భరోసాను అర్హత గల రైతులకు యదావిదిగా అమలు పర్చవలసినదిగా తీర్మాణం చేశారన్నారు. మండలంలో అర్హత గల కౌలు రైతులకు రైతు భరోసాను అమలు పర్చవలసినదిగా రైతులందరు ఏకగ్రీవంగా తీర్మాణం చేసామన్నారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు వ్యవసాయ అధికారి. వాసవి రాణి , సొసైటి ఉపాధ్యక్షులు కంభంపాటి శ్రీనివాస చౌదరి , సిహెచ్ . మై కుమారి , కో-ఆపరేటివ్ మానిటరింగ్ అధికారి ఇల్లందు, డిసిసి బ్యాంకు టేకులపల్లి మేనేజర్ విజయ , మండల అగ్రికల్చర్ అధికారి ఎన్.అన్నపూర్ణ , టేకులపల్లి ఎఇఓ విశాల , టేకులపల్లి వైస్ ఎంపీపీ .ఉండేటి ప్రసాద్ , బద్దుతండా ఎంపీటీసీ. ఊకె రామకృష్ణ , సొసైటి డైరెక్టర్లు . బానోత్ బాలాజీ , చీమల లక్ష్మీనారాయణ ,బానోత్ ఇస్తారి, దోర్నాల విజయ మోహన్ రావు , మాజీ సర్పంచ్ లు, అధికారులు, అన్ని పంచాయితిల నుండి సుమారుగా 683 మంది రైతులు , సంఘ సిబ్బంది పాల్గోన్నారు.

## అంగన్వాడీ టీచర్లకు శిక్షణ



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- చిన్నారులకు తొలి విద్యాబుద్ధుల నిలయమైన అంగన్వాడి కేంద్రాలలో పూర్వప్రాథమిక విద్యను బలోపేతం చేసే క్రమంలో లంగన్వాడి టీచర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహిం చారు. సోమవారం టేకులపల్లి మండలం బేతంపూడి గ్రామపంచాయిదతీ వెంకట్యాతండ అంగన్వాడి పాఠశాలలో సీడీపీఓ కె.ఎం.తార ఆధ్వర్యంలో మూడు రోజులపాటు జరిగిన శిక్షణ ముగింపు కార్యక్రమంలో తార మాట్లాడుతూ చిన్నారుల తొలి విద్యాలయమయిన అంగన్వడిలలో చదువుపై మక్కువ పెరిగేలా పిల్లలను ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్లు కవిత, శారద, అంగన్వాడి సూపర్వైజర్లు సక్కుబాయి, అనురాధ,లక్ష్మి, యశోద, నిర్మల, విజయకకుమారి, కలిదబేగం, స్వరాజ్యలక్ష్మి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విశ్వనాథం మరణం పార్టీకి తీరని లోటు.



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)- విప్లవోద్యమానికి అంకితమై పనిచేసిన విశ్వనాథం మరణం పార్టీకి తీరని లోటని నాయకులు సోమవారము ఆవేదన వ్యక్తం చేశారు. న్యూడెమోక్రసీ టేకులపల్లి మండల కార్యదర్శి భూక్య హర్జ్య మాట్లాడారు. ఎల్ విశ్వనాథం సుమారు నాలుగు దశాబ్దాలకు పైగా విప్లవోద్యమంలో క్రియాశీలకమైన పాత్ర పోషించారని, రొంపేడ్, ఇల్లందు, 21ఏరియాలో సిపిఐ గుండాయిజానికి, అరాచకానికి వ్యతిరేకంగా గుండె ధైర్యంతో పార్టీ తరపున నిలబడ్డాడని, ఒక నిరుపేద దళిత సామాజిక నేపథ్యం నుండి వచ్చి, తన చివరి శ్వాస వరకు పార్టీ రాజకీయాలకు, సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేశాడని, విప్లవ కార్యకర్తగా, నాయకుడిగానే కాకుండా ఒక ప్రజా ప్రతినిధిగా, రొంపేడు ఉప సర్పంచ్‌గా నీతిగా, నిస్వార్ధంగా, చిత్తశుద్ధితో ప్రజల కోసం పని చేసిన త్యాగశీలి ఎల్ విశ్వనాధం అని వారు కీర్తించారు.ప్రతిఘటన ఉద్యమ నాయకులైన భాస్కరన్న, ఎల్లన్న శిష్యుడుగా కొనసాగాడని, నిత్యనిర్బంధంలో కూడా పార్టీలో గుండె ధైర్యంతో పని చేశాడని, పార్టీ అవసరాల కోసం ఇల్లందు, కొత్తగూడెం వెళ్ళి పార్టీ కోసం పని చేశాడని కొనియాడారు. తను అనారోగ్యంతో ఉన్న ఏనాడు తన కర్తవ్యాన్ని విస్మరించలేదని, తన చివరి శ్వాస వరకు విప్లవోద్యమానికి అంకితమై చేశాడని అన్నారు.అతని మరణానికి సంతాపాన్ని,వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు. సంతాపాన్ని తెలియజేసిన వారు పి ఓ డబ్ల్యు జిల్లా గౌరవ అధ్యక్షురాలు నోముల. కళావతి, న్యూడేమెక్రసి టేకులపల్లి మండల నాయకులు నోముల భానుచందర్, భూక్య నర్సింగ్, బోడ మంచా, తోటకూరి సతీష్, ధారవత్, భీక్య, కిర్య తదితరులు సంతాపం తెలియజేసినట్లు తెలిపారు.

# ఉద్యమాలతో దద్దరిల్లనున్న సింగరేణి ప్రాంతాలు

- ఉద్యమాలకు సమయత్తమవుతున్న కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీలు
- శ్రావణపల్లి బొగ్గుబ్లాక్‌ను సింగరేణికి కేటాయించాలి
- దేశవ్యాప్తంగా బొగ్గుబ్లాక్‌ల వేలాన్ని నిలిపివేయాలి
- టెండర్ ఫారాలను సింగరేణి కొనుగోలు చేస్తుందా... లేదా....





కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – కేంద్ర ప్రభుత్వం కోలిండియా వ్యాప్తంగా ఉన్న నూతన బొగ్గుబ్లాకులను ప్రైవేట్ కాంట్రాక్టర్లకు కేటాయించే క్రమంలో నిర్వహించనున్న వేలం పాటలను నిలిపివేయాలని సింగరేణి వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ఉద్యమాలు, ఆందోళనలు నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించడం జరిగింది. ఇప్పటికే బిఎంఎస్, బిజెపి పార్టీ బొగ్గుబ్లాకులను వేలంపాట వేయడాన్ని సమర్థిస్తూనే కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీలు తమ రాజకీయ స్వలాభం కోసమే ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నాయని విమర్శలు గుప్పిస్తున్నాయి. నిన్న మొన్నటి వరకు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం, సింగరేణి ప్రాంతాల్లోని బొగ్గుబ్లాకుల వేలంపాటల విషయంలో కొంతమేరకు మెతక వైకరి వహించిందని ఆరోపణలున్నాయి. సింగరేణిలోని శ్రావణపల్లి బొగ్గుబ్లాకును సింగరేణి సంస్థకు కేటాయించే అవకాశం ఉన్నట్లు ఇటివల ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కేంద్ర బొగ్గు మంత్రిత్వశాఖ మంత్రి, అధికారులు సైతం అంగీకరించినట్లు ప్రకటించినట్లు పాఠకులకు విధితమే. కాగా వామపక్ష, విప్లవ పార్టీలకు అనుబంధంగా ఉన్న కార్మిక సంఘాలు నాయకులు, కార్యకర్తలు సింగరేణిలో బొగ్గుబ్లాకుల వేలంపాటను నిలిపి వేయాలని ఇప్పటికే ఆందోళన కార్యక్రమాలు నిర్వహించేందుకు కార్యచరణను రూపొందించుకున్నాయి. రామగుండం ప్రాంతంలో ఇప్పటికే హెచ్‌ఎంఎస్ ఆధ్వర్యంలో విప్లవ కార్మిక సంఘాలతో కలిసి ఆందోళన కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. అలాగే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పాల్వంచలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి సింగరేణి సంస్థను ప్రైవేటీకరణ కంబంద హస్తాల నుండి కాపాడుకోవాల్సిన అవసరం సింగరేణి సంస్థ విస్తరించి ఉన్న ఉమ్మడి 6 జిల్లాల పరిధిలో ప్రజలు, నిరుద్యోగులు కలిసి రావాలంటూ పిలుపునిచ్చారు. కాగా పదేళ్ళపాటు అదికారంలో కొనసాగిన బిఆర్ఎస్ పార్టీకి అనుబందంగా ఉన్న టిబిజికెఎస్ కార్మిక సంఘం కూడా బొగ్గుబ్లాకుల ప్రైవేటీకరణపై నోరుమెదపలేదన్న విమర్శలు లేకపోలేదు. డెవలప్‌మెంట్ అండ్ రెగ్యులేషన్ యాక్ట్‌లోని సెక్షన్-17(ఎ) ప్రకారం కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ సంస్తలుగా ఉన్న బొగ్గుబావుల కేటాయించేందుకు గతంలో వేలంపాటలను బిఆర్ఎస్ ప్రభుత్వం సమర్థించిందని వ్యాఖ్యనాలు వినిపిస్తున్నాయి. గతంలో వేలంలో బొగ్గుబ్లాకులు ప్రైవేట్‌వారికి ఇవ్వడం వలన నష్టపోవడం జరిగిందని కోయగూడెం ఓసి-3 బ్లాక్, సత్తుపల్లి బ్లాక్‌ను ప్రైవేట్ వారికి ఇవ్వడం జరిగిందని ఆ బ్లాకులను కైవసం చేసుకున్న కాంట్రాక్టర్లు నేటికి బొగ్గు ఉత్పత్తి చేయడం లేదని దీని వలన సింగరేణికి నష్టం జరిగిందని కార్మికసంఘాలు రాజకీయ పార్టీలు వ్యాఖ్యనిస్తున్నాయి. బొగ్గుబ్లాకులను వేలంపాట రద్దు చేయకపోతే ఈ నెల 5వ తేదీన సింగరేణి ప్రాంతాల్లోని జిల్లాల కలెక్టర్ల కార్యాలయాల వద్ద ధర్నాలు చేయాలని నిర్ణయించారు. ఈ నెల 10వ తేదీన సింగరేణి ప్రాంతాల్లోని అన్ని బ్రాంచిల వద్ద ధర్నాలు, ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఈ నెల 17వ తేదీన హైద్రాబాద్‌లోని సింగరేణిభవన్ వద్ద దర్నా కార్యక్రమాలు చేపట్టేందుకు నిర్ధేశించుకున్నాయి.

**- టెండర్ ఫారాలను సింగరేణి కొనుగోలు చేస్తుందా... లేదా....**

సింగరేణి పరిధిలోని బొగ్గుబ్లాకుల వేలంపాటలు నిర్వహించనున్న క్రమంలో ప్రైవేట్ కాంట్రాక్టర్లతో పాటు సింగరేణి యాజమాన్యం కూడా టెండర్‌ఫారాలను కొనుగోలు చేయనుందా... లేదా... అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో జరిగిన వేలంపాటలో ఒక్కొక్క టెండర్ ఫారంను యాజమాన్యం రూ.5లక్షలతో 25 టెండర్‌ఫారాలను కొనుగోలు చేసిందని, అలాగే శ్రావణపల్లి బొగ్గుబ్లాక్ వేలంపాట నిర్వహించనున్న తరుణంలో యాజమాన్యం ఇందుకు సంబంధించి టెండర్‌ఫారాలను కొనుగోలు చేయాల్సి ఉంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం యాజమాన్యానికి ఎలాంటి సంకేతాలు ఇచ్చిందో... ఇవ్వనుందో అంతుచిక్కని ప్రశ్నగా మిగిలింది. సింగరేణి వ్యాప్తంగా బొగ్గు ఉత్పత్తి చేయడంలో కోలిండియా పరిధిలోని ఇతర సంస్థలతో పోటీ పడుతూ లాభాల దిశలో పయనిస్తుందని యాజమాన్యం వెల్లడిస్తున్న లెక్కల ప్రకారం తెలుస్తుంది. దానికి తోడు శ్రావణపల్లి బొగ్గుబ్లాక్‌ను సింగరేణి యాజమాన్యం టెండర్లలో దక్కించుకున్నట్లయితే మరింత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించే అవకాశాలున్నట్లు కార్మిక సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో యాజమాన్యం కార్మిక సంఘాల నాయకులు, రాజకీయ పార్టీలతో పాటు తెలంగాణలోని నిరుద్యోగ యువత ఆశలు, ఆశయాలకు అనుగుణంగా టెండర్ ఫారాలు కొనుగోలు చేస్తుందా... లేదా వేచి చూడాల్సిందే...

## 6 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

### -ఎస్బి ఎస్ఐ ఆధ్వర్యంలో దాడులు

జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్)- మండల కేంద్రంలోని ఓ ఇంట్లో అక్రమంగా తరలించేందుకు సిద్ధంగా ఉన్న రేషన్ బియ్యాన్ని ఎస్బి ఎస్ఐ నాగేశ్వరరావు మెరుపు దాడి చేసి పట్టుకున్నారు.నిల్వ ఉంచిన రేషన్ బియ్యం జూలూరుపాడు కు చెందిన కొమ్మిన్ని నాగేశ్వరరావు కు చెందినవిగా గుర్తించారు. స్వాధీనం చేసుకున్న 6 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని జూలూరుపాడు పోలీస్ స్టేషన్ కు తరలించారు.



# సఫాయి కర్మచారి కార్మికులకు సంక్షేమంపై సమీక్ష

**- జాతీయ సఫాయి కర్మచారి కమీషన్ సభ్యులు డాక్టర్ పి.పి.వావ**
**- కార్మికుల సమస్యలపై నిబంధనలకు లోబడి పరిష్కరిసాం**
**- సింగరేణి డైరక్టర్ పా అండ్ ఆపరేషన్స్ ఎన్.వి.కే.శ్రీనివాస్**







కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - సింగరేణి సంస్థ వ్యాప్తముగా పని చేసే సఫాయి కర్మచారి కార్మికుల సంక్షేమ కోసం సింగరేణి సంస్థ తీసుకునే చర్యలపై భారత ప్రభుత్వ సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ, జాతీయ సఫాయి కర్మచారి కమీషన్ సభ్యులు డాక్టర్ పి.పి.వావ, సంస్థ డైరక్టర్ పా అండ్ ఆపరేషన్స్ ఎన్.వి.కే.శ్రీనివాస్, సంబంధిత అధికారులతో సమీక్షను నిర్వహించారు. సోమవారం సింగరేణి ప్రధాన కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన ఈ సమావేశంలో సంస్థ డైరక్టర్ పా %డ% ఆపరేషన్స్ ఎన్.వి.కే.శ్రీనివాస్ సింగరేణి సంస్థ సఫాయి కర్మచారి కార్మికులకు అందించే జీత భత్యాలు, సదుపాయాలు, శ్రేయస్సు గురించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా డాక్టర్ పి.పి.వావకి వివరించారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేర మినిమమ్ వేజస్, ప్రతి ఒక్కరికీ సిఎంపిఎఫ్ ఖాతా, కార్మికులకు ఉచిత ఆసుపత్రి సేవలు, పని ప్రదేశాలలో అందిస్తున్న సౌకర్యాలపై డాక్టర్ పి.పి.వావ కూలంకషంగా సమీక్షించి అనంతరం సింగరేణి సంస్థ అందించే సదుపాయాలను కార్మికులను అడిగి తెలుసుకున్నారు. అఖిల భారత సఫాయి సంఘం జాతీయ కార్యదర్శి భూపతి అప్పారావు సఫాయి కర్మచారి కార్మికులకు సింగరేణి సంస్థ ద్వారా అందజేయవలసిన సదుపాయాలపై డాక్టర్ పి.పి.వావకి, సంస్థ డైరక్టర్ పా ఎన్.వి.కే.శ్రీనివాస్‌లకి మెమరాండమ్‌ని సమర్పించారు. ఈ మెమరాండమ్‌లోని అంశాలను నిబంధనలకు లోబడి పరిష్కరిస్తామని డైరక్టర్ పా తెలిపారు. ఈ కార్యక్రమములో జిఎం (పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఐఆర్ పిఎం బి.ఆర్.దీక్షితులు, జిఎం(ఎంఎస్) టి.సురేష్‌బాబు, జిఎం(సివిల్) టి.సూర్యనారాయణ, జిఎం (ఎస్‌ఓటు డైరక్టర్ ఆపరేషన్స్) ఎన్.వేంకటేశ్వరరావు, సిఎంఓ పి.సుజాత, డిజిఎం(సివిల్) రాజశేఖర్, డిజిఎం(పర్సనల్) లు వైవిఎల్ వరప్రసాద్, రాజగోపాల్‌లు, అఖిల భారత సఫాయి సంఘం జాతీయ కార్యదర్శి భూపతి అప్పారావు, సంబంధిత అధికారులు, సఫాయి కర్మచారి కార్మికులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ ఉపాధ్యక్షులుగా కృష్ణారెడ్డి కార్యదర్శిగా గణేష్







కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - ఎబికెఎంఎస్ కార్యదర్శి, జెబిసిసిఐ అండ్ సిపిఆర్ఎంఎస్-ఎన్ఈ ట్రస్టు బోర్డు మెంబర్ పి.మాధవనాయక్ కార్పొరేట్ ఏరియా కమిటీ, పిట్ కమిటీల ఎన్నిక నిర్వహించారు. దాదాపు 60 మంది బిఎంఎస్ కార్యకర్తలు పాల్గొని, కమిటీ పిట్ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకోగా జీవి.కృష్ణా రెడ్డి - ఉపాధ్యక్షులు, ఊట్ల గణేష్ - కార్యదర్శిలుగా మాధవనాయక్, పవన్‌కుమార్‌లు ప్రకటించారు. సోమవారం కొత్తగూడెం బీఎంఎస్ భవన్ నందు కార్పొరేట్ ఉపాధ్యక్షులు జీవి.కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన జనరల్ బాడి సమావేశంలో పి.మాధవనాయక్, ఎస్.సిఎంకెఎస్ ప్రధాన కార్యదర్శి పవన్‌కుమార్‌లు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎన్నికైన వారి వివరాలను వారు ప్రకటించారు. జీవి.కృష్ణా రెడ్డి - ఉపాధ్యక్షులు, ఊట్ల గణేష్ - కార్యదర్శిలతో పాటు బి.రాంసింగ్ - జాయింట్ సెక్రటరీ, హెడ్ ఆఫీస్ ఇంచార్జ్, మోహన్ రావు - జాయింట్ సెక్రటరీ, ఠాకూర్ - జాయింట్ సెక్రటరీ, చంద్రశేఖర్ - జాయింట్ సెక్రటరీ, బి.తారచంద్ - జాయింట్ సెక్రటరీ, బాలకృష్ణా - కోశాధికారి, రంజిత్ - ఆర్గనైజింగ్ సెక్రటరీ, శివకుమార్ - ఆర్గనైజింగ్ సెక్రటరీ, జాన్ బాబు - ఆర్గనైజింగ్ సెక్రటరీ, రాజేంద్రప్రసాద్ - ఆర్గనైజింగ్ సెక్రటరీ, నరేష్ - ఆర్గనైజింగ్ సెక్రటరీ, భవాని - మహిళా కార్యదర్శి, బి.సుందర్ రావు - హెడ్ ఆఫీస్ సెక్రటరీ, నరేష్ కుమార్ - ఎపిసెంటర్ సెక్రటరీ, సాంబమూర్తి - సివిల్ డిపార్టుమెంటు సెక్రటరీ, రాజేష్ - మెయిన్ వర్క్ షాప్ - సెక్రటరీ, వీరయ్య - సెంట్రల్ వర్క్ షాప్ సెక్రటరీ, వడ్డికాసులు - %జూబొ% సెక్రటరీ, శ్రావణ్ కుమార్ - మెయిన్ హాస్పటల్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో జాతీయ డాక్టర్ల దినోత్సవ వేడుకలు



**- ఉత్తమ సేవలందించిన డాక్టర్స్‌కు ఘన సన్మానం**

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - కొత్తగూడెం సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో జాతీయడాక్టర్ల దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా చీఫ్ మెడికల్ ఆఫీసర్ పి.సుజాత, ఏసిఎంఓ విక్టర్ వందనం హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... డాక్టర్ బీసీరాయ్ అందించిన వైద్య సేవలను గుర్తించిన ప్రభుత్వం 1991 నుండి ప్రతి ఏడాది జులై 1వ తేదీని డాక్టర్స్ డేగా జరుపుకుంటున్నామని తెలియజేశారు. 'వైద్యో నారాయణో హరి' అన్నది భారతీయ సంస్కృతి అని, ప్రాణం పోసేది బ్రహ్మ అయితే.. పునర్జన్మ నిచ్చేది వైద్యులు.. అని అన్నారు. వైద్యుడు దేవుడితో సమానం అని కనిపెంచిన తల్లిదండ్రులు, విద్యాబుద్ధులు నేర్పించే గురువు తర్వాత దేవుడిగా భావించేది వైద్యుడినే అని పునరుద్ఘాటించారు. రోగికి ప్రమాదకరంగా ఉంటే ఏ సమయమైనా ఆస్పత్రికి చేరుకొని చికిత్స అందిస్తున్నందుకు సింగరేణి డాక్టర్లను అభినందించారు. జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్లు అందరూ పతిజ్ఞ చేశారు. అనంతరం ఉత్తమ సేవలందించిన ముగ్గురు డాక్టర్స్ ఏసిఎంఓ విక్టర్ వందనం, డివైసిఎంఓ టి.రవీంద్ర, డెంటల్ సర్జన్ అక్షయ్ కుమార్ సమంతాలను ఘనంగా శాలువా, పుష్పగుచ్ఛన్నిచ్చి



సన్మానించడం జరిగింది. అనంతరం సింగరేణి ప్రధాన ఆసుపత్రి డాక్టర్లు అందరూ కలిసి సిఎంఓ పి.సుజాతని సన్మానించారు. ఈ కార్యక్రమంలో డివైసిఎంఓ టి.రవీంద్ర, గైనకాలజిస్ట్ మాలతి, డాక్టర్ వి.శ్రీనివాస రావు, ఇతర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బొగ్గు బ్లాక్‌ల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో నిరసన

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - బొగ్గు బ్లాక్‌ల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కొత్తగూడెం ఏరియాలో టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో మైన్స్, ఓసిలలో, డిపార్ట్మెంట్స్‌లలో కార్మికులు నల్ల బ్యాడ్జీలు పెట్టి నిరసన తెలిపారు. తెలంగాణలోని బొగ్గుబ్లాక్‌లను సింగరేణికి మాత్రమే కేటాయించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే దీనిపై స్పందించాలని టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో హెచ్‌ఓడిలకు మెమొరండం అందించారు. ఈ కార్యక్రమంలో కాపు కృష్ణ చీఫ్ జనరల్ సెక్రటరీ, కూసాన వీరభద్రం సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్, గడప రాజయ్య కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్, సెంట్రల్ కమిటీ సభ్యులు కాగితపు విజయ్‌కుమార్, బూర్గుల రవికుమార్, జిఎస్ శ్రీనివాస్, ఫిట్ సెక్రటరీ ఇన్చార్జిలు వెంకటేశ్వర్లు, పూర్ణచందర్, చంద్రశేఖర్, వెంకట్రావు, ఎన్‌వి.రావు, గణేష్, అశోక్, సీతారామ్, నరేందర్, రాజ్‌కుమార్, సత్యనారాయణ, రమేష్, సూరిబాబు, నాగరాజు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



# సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో  కొరటాల కు ఘన నివాళి.

ఇల్లందుటౌన్,సూర్య (మేజర్ న్యూస్)- సిపిఎం పార్టీ పోలిటిబ్యూరో సభ్యుడు కొరటాల సత్యనారాయణ 18వ వర్ధంతి సభలను సోమవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. తొలుత కొరటాల చిత్రపటానికి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అబ్దుల్ నబి తాళ్లూరి కృష్ణలు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొరటాల సత్యనారాయణ భూస్వామ్య కుటుంబంలో జన్మించారని, తన 14వ వేట విద్యార్థి దశలో డిటెన్షన్ విధానాన్ని వ్యతిరేకంగా పోరాడారని తెలిపారు. సిపిఎం పార్టీ సిద్ధాంతకర్తలలో అగ్రఘన్యులని వారు అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు అని కొనియాడారు. పట్టిన ఎర్రజెండా విడవకుండా ఏడు దశాబ్దాల పాటు అలుపెరుగని పోరాటాలు నిర్వహించారని,పెద బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కొరకు ప్రజా పోరాటాలు నిర్వహించారని తెలిపారు. తుఫానుల సమయాలలో విరాళాలు విరివిగా సేకరించి తుఫాను బాధితులకు అండగా నిలబడ్డారని, స్వాతంత్ర సంగ్రామం లో అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం నిర్బంధాన్ని విధించిన సందర్భంలో 4ఏళ్లు అజ్ఞాతంలో ఉన్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం1948లో అరెస్ట్ చేసి మూడేళ్లు బళ్లారి, కడలూరు జైళ్ల లో నిర్బంధించారని రైతుల చేనేత రైతుల సమస్యలపై అనేక ఉద్యమాలు నిర్మించారని పేర్కొన్నారు. నాగార్జునసాగర్ చేపట్టాలని, రాయలసీమ ను కరువు నుండి విముక్తి చేయాలని ఆ ప్రాజెక్టు సాధన కోసం అనేక విధాలుగా కృషి చేసిన మహనీయుడు కొరటాల సత్యనారాయణ అని అన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి కృష్ణ, మన్యం మోహన్ రావు, సుజాత, వెంకన్న, మల్లయ్య, ప్రమీల, నాగరాజు, సత్యనారాయణ, కోరి మంగ , హాబీబున్నీసా, రేష్మాతదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ బొగ్గు బ్లాక్లు సింగరేణికే కేటాయించాలి



**- ఐఎన్టియుసి నాయకులు**

కొత్తగూడెంసింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)- తెలంగాణ బొగ్గు బ్లాక్లు సింగరేణికే కేటాయించాలని కొత్తగూడెం ఐఎన్టియుసి నాయకులు పేర్కొన్నారు. కొత్తగూడెం ఐఎన్ టియుసి కార్యాలయంలో జనరల్ సెక్రెటరీ సి .త్యాగరాజన్ ఆధ్వర్యంలో సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఐఎన్టియుసి నాయకులు మాట్లాడుతూ తెలంగాణలోని బొగ్గు బ్లాకులు సింగరేణి సంస్థకే కేటాయించాలని. ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు సంజీవ రెడ్డి, సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్వారా కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి కి సింగరేణి సంస్థకు బొగ్గు బ్లాకులు కేటాయించాలని వినతి పత్రం ఇచ్చినట్లుగా తెలిపారు. గత బిఆర్ఎస్ బిజెపి ప్రభుత్వాల హయాంలోన్ 13మంది బిఆర్ఎస్ ఎంపీలు 2015లో ఎం ఎం డి ఆర్ యాక్ట్ 17(ఏ) కు సానుకూలంగా ఉండి, ఇప్పుడు ముసలి కన్నీరు కారుస్తున్నారని అన్నారు. ఎం ఎం డి ఆర్ 17 (ఏ )ప్రకారం కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వానికి కేటాయించే అవకాశం ఉన్నా కూడా ఎందుకు కేటాయించడం లేదు అని ఈ సందర్భంగా ప్రశ్నించారు. ఐఎన్టియుసి కార్మికులకు ఇచ్చిన 6గ్యారెంటీల హామీలకు కట్టుబడి ఉంటుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచారం శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం, కార్మికుల పక్షాన ఉంటూ, కార్మికులకు చెప్పిన ప్రతి హామీను నెరవేరుస్తుందని, ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రవేట్ వ్యక్తుల చేతులోనికి తెలంగాణ బొగ్గు బ్లాక్ లను వెళ్ళనీయమని అన్నారు. అవసరమైతే కేంద్ర ప్రభుత్వం మీద ఉద్యమానికి అయినా సిద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి నాయకులు కేంద్ర కమిటీ సభ్యులు ఆల్బర్ట్, ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్, కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబరం, ఇల్లందు ఏరియా వైస్ ప్రెసిడెంట్ జే.వెంకటేశ్వర్లు , అభిషేక్, మహేష్, భీముడు, పోశం శ్రీనివాస్, సకినాల సమ్మయ్య, సత్తార్ పాషా, చిలక రాజయ్య, దుర్గ, ప్రభాకర్, ఐమాన్, మేంగని అశోక్, రాజేశ్వరరావు, గౌస్, కుమార్, నటరాజ్, కొమరయ్య, బిక్షపతి, కే. సమ్మయ్య, రీషి, ఎన్ సమ్మయ్య, వెంకటస్వామి, దుర్గ, పాషా, రెహమాన్, మహబూబ్, నవీన్, కంకిపాటీ రామారావు, శంకర్ ,మాధవ్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



## విశ్వనాథం మృతి విచారకరం



**-ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి.**

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) - సుమారు నాలుగు దశాబ్దాలకు పైగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విప్లవోద్యమంలో క్రియాశీలకమైన పాత్ర పోషించిన ఎల్ విశ్వనాథం ఆకస్మిక మరణం విప్లవోద్యమానికి, బడుగు బలహీన వర్గాల ప్రజలకు తీరనిలోటని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే న్యూ డెమోక్రసీ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు గుమ్మడి నరసయ్య, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు చంద్ర అరుణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ మీటింగ్ కోసమై ఆదివారం సిద్దిపేటకు వెళ్ళి మీటింగ్ అయిపోయాక సాయంత్రం అదే ఊర్లో ఉంటున్న కుమార్తె దగ్గరికి వెళ్ళిన విశ్వనాథం (58) సోమవారం ఉదయం గుండె నొప్పితో మరణించడం కుటుంబానికి, బంధువులకు, పార్టీకి ప్రజలకు ఆయన లేని లోటు పుడ్చలేనిదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇల్లందు మండలంలోని రొంపేడు గ్రామపంచాయతీలో నివాసం ఉంటున్న విశ్వనాథం పార్టీ ఆదేశం మేరకు కొన్ని సంవత్సరాలుగా కొత్తగూడెం జిల్లా సెంటర్లో పార్టీ బాధ్యతలు నిర్వహిస్తున్నాడని వారు అన్నారు. తొలుత ఇల్లందు మండలంలోని రొంపేడ్, 21ఏరియాలో నాడు జరిగిన అరాచకానికి వ్యతిరేకంగా గుండె ధైర్యంతో పార్టీ తరపున నిలబడ్డాడని, ఒక నిరుపేద దళిత సామాజిక నేపథ్యం నుండి వచ్చి, తన చివరి శ్వాస వరకు పార్టీ రాజకీయాలకు, సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేశాడని, విప్లవ కార్యకర్తగా, నాయకుడిగానే కాకుండా ఒక ప్రజా ప్రతినిధిగా, రొంపేడు ఉప సర్పంచ్ గా నీతిగా, నిస్వార్ధంగా, చిత్తశుద్ధితో ప్రజల కోసం పని చేసి చేశాడని అన్నారు. తను అనారోగ్యంతో ఉన్న ఏనాడు తన కర్తవ్యాన్ని విస్మరించలేదని, తన చివరి శ్వాస వరకు విప్లవోద్యమానికి అంకితమై పని చేశాడని కొనియాడారు.అతని మరణానికి సంతాపాన్ని,వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేశారు. సంతాపాన్ని సానుభూతిని తెలియజేసిన వారిలో పార్టీ పట్టణ కార్యదర్శి షేక్ యాకూబ్ షావలి, పాయ వెంకన్న, వీరన్న తదితరులు ఉన్నారు.

## కార్మిక నేత విశ్వనాథం ఆకస్మిక మరణం తీరని లోటు

**- ఐఎఫ్టియు తెలంగాణ రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు జే.సీతారామయ్య**



కొత్తగూడెం, సూర్య (మేజర్న్యూస్) - భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఎల్.విశ్వనాథం సోమవారం సిద్దిపేటలో అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న ఐఎఫ్టియు తెలంగాణ రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు జే.సీతారామయ్య విశ్వనాథం మరణం విప్లవ కార్మికు ఉద్యమానికి తీరని నష్టకరమైందని, ఆయన మృతికి విప్లవ జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వనాథం మండలం రోంపేడులో జన్మించి యుక్త వయసు నుండి ప్రతిఘటన పోరాట దళాలకు ఆకర్షితుడై అనేక ఉద్యమాలలో పాల్గొన్నారన్నారు. దళిత పేద కుటుంబంలో పుట్టిన విశ్వనాథం అణిచివేత, పీడనను ఎదుర్కొని దానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసేందుకు సిద్ధమయ్యాడని, ఇల్లందు ప్రాంతంలో అనేక ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించాడన్నారు. రోంపేడు మెజార్ గ్రామపంచాయతీకి ఉపసర్పంచ్గా పనిచేశారని, 2000 సంవత్సరంలో సింగరేణి గని కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాడేందుకు సిద్ధమై పార్టీ ఆదేశాల మేరకు కొత్తగూడెం చేరాడన్నారు. కొత్తగూడెంలో గత 25 ఏళ్లుగా సింగరేణి బొగ్గుగని కార్మికులు, మోటార్ కార్మికులు, హమాలీ కార్మికులు, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు, భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారంలో ఎంతో చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వనాథం భార్య వరలక్ష్మి, కొడుకు క్రాంతికుమార్, కూతురు సృజనలకు ఐఎఫ్టియు తరపున ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.

## ఘనంగా జాతీయ డాక్టర్స్ దినోత్సవ వేడుకలు



**- ఎంసిహెచ్లోని డాక్టర్స్ను సన్మానించిన కౌన్సిలర్ కంచర్ల జమలయ్య**

కొత్తగూడెం, సూర్య (మేజర్న్యూస్) - జాతీయ డాక్టర్స్ దినోత్సవ సందర్భంగా మాత శిశు ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్స్ ను, మాతా శిశు ఆర్ఎం భుఖ్య వీరబాబుని, సీనియర్ డాక్టర్ గైనికాలజిస్ట్ సరళ, ఆసుపత్రిలో విధులు నిర్వహించే డాక్టర్స్ ను 8వ వార్డ్ కౌన్సిలర్, సిపిఐ పార్టీ టౌన్ జాయింట్ సెక్రెటరీ కంచర్ల జమలయ్య ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జమలయ్య మాట్లాడుతూ తల్లి బిడ్డకు జన్మనిస్తే డాక్టర్ అదే బిడ్డకి పునర్జన్మ ఇస్తాడని, కనపడని దేవుడు ఎక్కడ ఉన్నాడు కానీ మనకు నిత్యం మన మధ్య సేవలు అందిస్తూ డాక్టర్ వృత్తిని దైవంగా భావిస్తున్న డాక్టర్లే అని అన్నారు. కనిపించే దేవుడని మనం అనుకుంటాం అది వాస్తవం ఎందుకంటే ప్రాణాపాయ స్థితిలో ఉంటే మా బిడ్డని మీరే బతికించాలి డాక్టర్ని అనేకసార్లు అనేకమంది ప్రజలు బతిమిలాడిన సందర్భాలుగా ఉన్నాయని గుర్తు చేశారు. వారు వారి శక్తి సామర్థ్యాల మేరకు పేషెంట్ని బతికించటానికి తమ శయశక్తుల ప్రయత్నించేదే డాక్టర్స్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ భుఖ్య శ్రీనివాస్, సిపిఐ నాయకులు కొత్తూరు రవి, కనుకుంట్ల శ్రీనివాస్, హాస్పిటల్స్ డాక్టర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాలు కల్పించాలని ఐటిడిఏ ఆఫీసు ముందు సీపీఎం ధర్నా.

ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- ఇల్లందు భూపోరాట కేంద్రంలో త్రాగునీరు కరెంటు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ సోమవారం ఐటీడీఏ కార్యాలయం ముందు సిపిఎం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా భూపోరాట సిపిఎం జిల్లానాయకులు అబ్దుల్ నబి మాట్లాడుతూ ఇల్లందు మండల సీ ఎస్ పీ బస్తీ పంచాయతీ పరిధి లో 5ఏండ్లుగా ఇళ్లు లేని గిరిజనులు,ఇతర పేదలు ప్రభుత్వ స్థలం లో ఇండ్లు నిర్మించుకొని నివసిస్తుంటే వారికి త్రాగునీరు , కరెంటు మౌలిక సదుపాయాలు కల్పించ కుండా నిరంకుశంగా ప్రభుత్వ అధికారులు,గత పాలకులు వ్యవరించారని ,అడివిలో ఉన్న జంతువులకు త్రాగునీటి వసతికి ప్రభుత్వం, అటవీ అధికారులు వందల కోట్లు కేటాయించి అడువులలో చెక్ డ్యాం లు నిర్మాణం చేపడుతున్నారని, మనుష్యులకు మాత్రం నీరు అందివ్వకపోవడం శోచనీయమన్నారు. మరో వైపు పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్న పేదలకు త్రాగునీరు అందించడంలో కక్ష సాధింపు చర్యలకు పాల్పడు తున్నారని అబ్దుల్ నబి వాపోయారు. ఈ సమస్య పరిష్కారం కోసం భద్రాచలం ఐటిడీఏ పీఓ, కొత్తగూడెం జిల్లా కలెక్టర్ లకు గ్రీవెన్స్ డే సందర్భంగా వినతి పత్రాలుఅందచేసిన ఫలితం కానరావడం లేదని అన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి అర్హులైన గుడిసె వాసులకు తాగునీరు మాలిక సదుపాయాలు అందించాలని లేనిపక్షంలో ప్రజలను ఏకం చేసి ఉద్యమిస్తామన్నారు. 5ఏండ్ల లో ముగ్గురు కలెక్టర్లు, ముగ్గురు ఐటిడిఏ పీఓ లు , నాడు బీఆర్ఎస్ పాలకులు మౌలిక సదుపాయాలు అందించలేదని నేడు ప్రజా ప్రభుత్వం అని అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అయిన పేదల సమస్యలు పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో దారావత్ రాందాసు, గడ్డం వైకుంఠం, గడ్డం వెంకన్న, మల్లయ్య, సుజాత, హాబీన్నిసా, రేష్మ, స్వరూప, శాంత, రెహమాన్, తదితరులు పాల్గొన్నారు.



సూర్య

మంగళవారం 02, జులై 2024

# నాణ్యమైన విద్య, వైద్యం అందించేందుకు ప్రభుత్వం లక్ష్యం.

**– విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత అందరిపై ఉంది**
**– నాణ్యమైన ఆహారం అందించాలి**
**–ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**
**– విద్యార్థులకు దుప్పట్లు, ప్లేట్లు, గ్లాసులు పంపిణీ**







పినపాక, సూర్య (మేజర్‌న్యూస్) – మండలంలోని ఎల్చిరెడ్డిపల్లి కస్తూర్బా , బాలికల ఆశ్రమ పాఠశాలలను పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు దుప్పట్లు ప్లేట్లు గ్లాసులు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడారు. విద్య వైద్యం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, వసతుల ఏర్పాట్లలో రాజీ పడేది లేదని , ఇబ్బందులు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించాల్సిన గురుతర బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల కోసం తయారు చేసిన ఆహారాన్ని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందుతోందా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు సరిపడా నాణ్యమైన భోజనం పెట్టాలని హెచ్‌ఎంని ఆదేశించారు. అనంతరం పాఠశాలలోని భోజనశాల, విద్యార్థుల వసతి గదులను పరిశీలించి, గదుల్లో ఫ్యాన్‌లు, లైట్‌లు పనిచేయకపోవడంతో వెంటనే రిపేర్ చేయించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఎల్చిరెడ్డిపల్లి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను ఎమ్మెల్యే పాయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల కోసం తయారు చేసిన ఆహారాన్ని పరిశీలించారు. మొత్తం ఎంతమంది విద్యార్థులకు భోజనం తయారు చేశారో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు సరిపడా నాణ్యమైన భోజనం పెట్టాలని హెచ్ ఎం ని ఆదేశించారు. అనంతరం పాఠశాలలోని భోజనశాల, విద్యార్థుల వసతి గదులను పరిశీలించి, గదుల్లో ఫ్యాన్ లు, లైట్ లు పనిచేయకపోవడంతో వెంటనే రిపేర్ చేయించాలని అధికారులు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ను ఇస్తోందని, పేదరికం కారణంగా ఎవరూ విద్యకు దూరం కాకూడదని సూచించారు. వానా కాలం సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రతి వారం పాఠశాలల్లో ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి, విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు. వసతుల కల్పనలో ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని , పాఠశాలలు, హాస్టల్ ప్రాంగణాలు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. అనంతరం పాఠశాలల అవరణలో ఎమ్మెల్యే మొక్కలు నాటారు. నాటిన మొక్కలను కాపాడేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీడీఓ అన్నమణి, ఎంపిడిఓ రామకృష్ణ, ఎంపీఓ కే. వెంకటేశ్వరరావు, ఎం ఈ ఓ వీరాస్వామి, ఆర్‌డబ్ల్యుఎస్‌ఏ ఈ విజయ్ కృష్ణ, కస్తూర్బా పాఠశాల యస్ ఓ స్రవంతి, తదితరుల పాల్గొన్నారు.

## బదిలీపై వెళుతున్న ప్రధానోపాధ్యాయురాలు జరీనా

**– కౌన్సిలర్ రాజకుమారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం**



కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) – కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు న్యూ గొల్లగూడెం ప్రభుత్వ పాఠశాల యందు పనిచేస్తున్న జరీనా బదిలీపై భద్రాచలం వెళ్తున్నారు. సందర్భంగా కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి సోమవారం ప్రభుత్వ పాఠశాల యందు ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు. అనంతరం కౌన్సిలర్ మాట్లాడుతూ జరీనా ఎన్నో సంవత్సరాలుగా స్కూల్ విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పిస్తూ, విద్యార్థులకు ఆటపాటలు, ఇతరత్రా వాటిలో పిల్లలను ఎంతో ప్రోత్సహిస్తూ వల్ల భవిష్యత్తుకు బాటలు వేశారని తెలిపారు. అదేవిధంగా ఎలగందుల లక్ష్మణాచారి–వెంకటలక్ష్మి పెళ్లిరోజు సందర్భంగా అన్నదమ్ములు వెంకట రామాచారి, శంకరాచారి తల్లి రాజేశ్వరమ్మలు స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు, గ్లాసులు, స్వీట్లు అందించారు. అదేవిధంగా స్కూల్ ఆవరణంలో ఒక మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాజకుమారి మాచర్ల శ్రీనివాస్, స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు జరీనా, స్కూల్ ప్రిన్సిపల్ పాషా, స్కూల్ టీచర్స్, పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## వివిధ వార్డులలో కరెంటు సమస్యలను పరిష్కరించాలి



**– ప్రతి వార్డుకు మంజూరైన 15 కరెంటు స్తంభాలను తక్షణమే వెయ్యాలి**
**– డిఈకి వినతి పత్రం అందజేసిన కౌన్సిలర్ వై.శ్రీనివాస్ రెడ్డి**

కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) – కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులలో కరెంటు సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ కౌన్సిలర్ వై.శ్రీనివాసరెడ్డి విద్యుత్ శాఖ డిఈని కలసి సోమవారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి వార్డుకు మంజూరైన 15 కరెంటు స్తంభాలను తక్షణమే వేయించాలని కోరారు. 23వ వార్డు కూలీలైన్ ప్రాంతంలో సింగిల్ ఫేస్ కరెంటుతో ఇబ్బంది పడుతున్న పాత బస్‌డిపో సూర్యోదయ స్కూల్‌లైన్ ముందు కుమ్మరివాడ ఏరియా, కుప్పాల మల్లమ్మ లైన్ ఏరియాలకు తక్షణమే త్రీఫేస్ కరెంటు ఏర్పాటు చేసి లోవోల్టేజ్ సమస్య లేకుండా చూడాలని కోరారు. అదేవిధంగా వివిధ వార్డులలో శిధిలమై విరగటానికి సిద్ధంగా ఉన్న కరెంటు పోల్స్‌ను తక్షణమే తొలగించాలన్నారు. సురక్ష హాస్పిటల్ లైన్‌లో ఉన్న ట్రాన్స్ఫార్మర్ కెపాసిటీ తక్కువగా ఉండటంవల్ల కరెంట్ సరిపోక సమస్య వస్తుందని ఎక్కువ కెపాసిటీ ఉన్న ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. వార్డులో కమ్యూనిటీ హాల్ వద్ద కరెంటు పోల్ లేకపోవడంతో దూర ప్రాంతాల నుండి సర్వీస్ వైర్లు తీసుకోవడంతో ఇండ్ల పైన, గాలి దుమ్ము వర్షాలకు వేలాడుతూ ప్రమాదాలు జరుగుతున్నాయని, తక్షణమే కమ్యూనిటీహాల్ వద్ద కరెంటు పోల్ ఏర్పాటు చేయాలని కోరారు. స్పందించిన డిఈ నందయ్య త్వరలోనే ఎస్టిమేషన్ పూర్తి చేసి వార్డులలో కరెంటుపోల్స్ వేయిస్తామని, వార్డులో కరెంటు సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గూడెపు కృష్ణ, బొల్లం శ్రీకాంత్, కొండపల్లి కృష్ణ, పర్లపల్లి లక్ష్మీనారాయణ, కుంట రవీందర్, ప్రకాష్, తడికల రామచందర్, రమేష్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# మా నేతకాని సమస్యలు పరిష్కరించండి

**– లక్ష మందితో అసెంబ్లిని, పార్లమెంట్ లను ముట్టడిస్తాం.**



కరకగూడెం,సూర్య.(మేజర్‌న్యూస్) – నేతకాని సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ నేతకాని సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నేతకాని ప్రజా జేఏసీ నాయకులు జాడి ఈశ్వర్ పిలుపు మేరకు మండలంలో ఆ సంఘం రాష్ట్ర నాయకులు జాడి శ్రీను ఆధ్వర్యంలో నేతకాని కులస్తులు లక్ష సంతకాల సేకరణ ఉద్యమాన్ని ప్రారంభించారు. లక్ష సంతకాల సేకరణ ఉద్యమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో సిఎం రేవంత్ రెడ్డి నేతకాని కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని, ఆ మాట నిలబెట్టుకోవాలని నేతకాని కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఏజెన్సీ ప్రాంతంలో వందల శతాబ్దాల నుండి ఇక్కడే పుట్టి, ఇక్కడే జీవిస్తున్న మా కులస్తులకు భూమి పై, భుక్తి పై హక్కులు కల్పించకుండా, ఏదో తప్పు చేసినా ఖైదీలకు శిక్ష విధించనట్టుగా, మాకు హక్కులు కల్పించకుండా దౌర్భాగ్య స్థితిలో బ్రతకండి అనేలా చట్టాలు లేకుండా శిక్ష విధించడం న్యాయం కాదన్నారు. తాము ఏమి తప్పు చేశామని తమకు హక్కులు లేకుండా బ్రతమని శిక్ష వేశారని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను నిలదీశారు. వెంటనే నేతకాని కులస్తులకు ఏజెన్సీ చట్టాలు వర్తింపజేసేలా చట్టాలు తీసుకు రావాలని లేని పక్షంలో అసెంబ్లీ, పార్లమెంట్‌ని లక్షలాది నేతకాని కుల ప్రజలతో ముట్టడిస్తామని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. నేతకాని ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ఏజెన్సీలో మా కులానికి ఏజెన్సీ చట్టాలు వర్తింపజేయాలని, మా కులస్తుల పిల్లల చదువుకోసం నేతకాని మినీ గురుకులం హన్మకొండలో ఏర్పాటు చేయాలని, రాష్ట్ర రాజధాని వేదికగా హైదారాబాద్ లో మా కుల భవనం ఏర్పాటు చేయాలనీ కోరుతూ పలు డిమాండ్లతో లక్ష సంతకాల సేకరణ ఉద్యమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ లక్ష సంతకాల సేకరణ అనంతరం ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రి, రాష్ట్రపతిలకు ఆ సంతకాల పత్రాలను అందజేయనున్నట్లు తెలిపారు.

# సెయింట్ ఆండ్రూస్ దేవాలయం సంఘ ఎన్నికలు



**– వినయ కుమార్ ప్యానెల్ ఘన విజయం**

కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – జిల్లా కేంద్రంలోని పోస్ట్‌ఆఫీస్‌సెంటర్ గల సియెస్ఐ సెయింట్ ఆంద్రూస్ దేవాలయం సంఘం ఎన్నికల గత నెల 30వ తేదీన దేవాలయంలో జరిగాయి. త్రైవార్షిక ఎన్నికలు డోర్నకల్ అధ్యక్ష మండల కార్యదర్శి రెవ ఇళ్లంగి పాల్‌మోహన్‌రావు పర్యవేక్షణలో సెయింట్ ఆంద్రూస్ దేవాలయం చైర్మన్ రెవ బీమాల అభిజిత్ రిటర్నింగ్ ఆఫీసర్‌గా వ్యవరించగా 2024-2027 త్రైవార్షిక ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో కాలంగి జాన్ రవీంద్రకుమార్ ప్యానెల్ గోరంట్ల వినయకుమార్ ప్యానెల్ పోటీపడ్డాయి. ఉదయం 11 గం నుండి సాయంత్రం 5 గంల వరుకు పోలింగ్ జరిగింది. మొత్తం ఓటర్లు 1187 కాగా 1014 ఓట్లు పోలైయ్యాయి. రాత్రి 8 గం లకు మొదలైన లెక్కింపు ఉత్కంఠగా సాగగా అది నుండి వినయకుమార్ ప్యానెల్ ఆధిక్యత ప్రదర్శించింది. ఆఖరిరౌండ్ వరకు నువ్వా.... నేనా... అన్నట్లు సాగిన పోరులో వినయకుమార్ ప్యానెల్ మొత్తం 10 కి 10 మంది చారిత్రిక విజయం నమోదు చేసి 148 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించింది. ఈ సందర్భంగా వినయకుమార్ మాట్లాడుతూ డోర్నకల్ అధ్యక్ష మండల పీఠాధిపతులు రైట్ .రెవ. కె.పద్మారావు సహకారంతో సెయింట్ ఆంద్రూస్ సంఘ క్షేమాభివృద్ధికి పాటు పడతామని తెలిపారు. ఇంతటి చారిత్రిక విజయం అందించిన సంఘ సబ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. వినయ కుమార్ ప్యానెల్‌లో జి.వినయకుమార్, బి.శేఖర్ అనిల్‌కుమార్, జి.లూథర్, ఎం.జాన్ నర్సయ్య, బి.సైమన్, కె.రూత్‌అనిల్‌కుమార్, యెస్.స్వరూప విజయ్, పి.శాంతిరాగమయి, కె.సుజయ్, వి.ప్రమీలరాణి విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో టియెస్ జిఆర్ ఇఎ జిల్లా అధ్యక్షులు ఇ.జి.ఆర్.వెస్లీ, ఇతర సంఘ సబ్యులు విజేతలను అభినందించారు

## ఇల్లందు ఏరియా బొగ్గు ఉత్పత్తి వివరాలు వెల్లడించిన జీఎం ఆనంద్



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)– ఇల్లందు ఏరియా జిఎం కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశంలో జూన్ నెల బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలను ఏరియా జి.యం జాన్ ఆనంద్ తెలిపారు. జూన్-2024 నెలకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి 2.77 లక్షల టన్నులకు గాను 3.30 లక్షల టన్నుల బొగ్గు తీసి మొత్తం 119 శాతం ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. అలాగే 0.15 లక్షల టన్నుల బొగ్గు రైల్వే మార్గం ద్వారా, 0.54 లక్షల టన్నులు రోడ్డు మార్గం ద్వారా మరియు ఆర్.సి.హెచ్.పి ద్వారా 2.40 లక్షల టన్నులు మొత్తం 3.09 లక్షల టన్నుల బొగ్గు బట్వాడా చేయడం జరిగింది. జూన్ నెలలో 03 రేకుల ద్వారా బొగ్గు రవాణా చేసామని తెలిపారు. అదేవిధంగా ఇల్లందు ఏరియా కు కేట0చిన వార్షిక బొగ్గు లక్ష్యం 9.21 లక్షల టన్నులకు గాను 10.06 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేసి 109 శాతంతో నిలిచింది. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేసిన సంబంధిత అధికారులు, సూపర్వైజర్స్, యూనియన్ నాయకులకు, ఉద్యోగులకు జి.యం ప్రత్యేకం జీఅభినందనలు తెలిపారు.

## దోమల నివారణకు చర్యలు చేపట్టాలి

**– గోవులను గోశాలలకు తరలించాలి**

**– మున్సిపల్ రివ్యూమీటింగ్ కమీషనర్, చైర్‌పర్సన్**



కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) – దోమల నివారణకు ఆయిల్ బాల్స్, మందులు ఫగింగ్, స్ప్రే చేయవలసినదిగా ఋనిసిపల్ ఛైర్పర్సన్ కాపు సీతాలక్ష్మీ, అధ్యక్షతన కమిషనర్ టి.శేషాంజనేయస్వామి సూచించారు. సోమవారం కొత్తగూడెం మున్సిపాలిటీలో వర్షాకాలం దృష్ట్యా పారిశుధ్య పనుల గురించి వరివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రోడ్ల మీద గోవులు పడుకొని వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తునందున రోడ్లమీద తిరిగే గోవులని తక్షణమే గోశాలకి తరలించావలసిందిగా సూచించారు. పట్టణంలోని పందుల విచ్చల విడిగా జననీవస ప్రాంతాలలో తిరిగి వ్యాధుల ప్రబలకుండా పందుల పెంపక యజమానులకు నోటీసులు ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. కలెక్టర్ ఆదేశానుసారం పట్టణంలో సెప్టిక్ ట్యాంక్ లేకుండా డ్రైనేజీలో వదిలే ఇంటి యజమాని 15 రోజులలో సెప్టిక్ ట్యాంక్ కట్టుకోవాల్సిందిగా, లేనియెడల మున్సిపల్ యాక్ట్ ప్రకారం తగిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని హెచ్చరించార. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు ఎమ్.అశోక్, కె.వీరభద్రచారి, శానిటేషన్ జవాన్లు నవీన్, లక్ష్మణ్, సలీం, ప్రభుదాస్, రాజేష్, శ్రీహరి పాల్గొన్నారు.



## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్లకు సన్మానం



కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం మిలీనియం లీడర్స్,సభ్యుల ఆధ్వర్యంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలందిస్తున్న సుమారు 25 మంది డాక్టర్లను ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపాల్ చేతుల ఆసుపత్రి ఆవరణంలో మొక్కలు నాటడంతో పాటు చికిత్స పొందుతున్న వారికీ పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ చైర్ పర్సన్ చార్టర్ మేంబర్ ఎంజెఎఫ్ లయన్ జెబి.మోహన్, ముఖ్య అతిధులుగా డా. ఆర్.ఎల్.లక్ష్మణ్‌రావు, ప్రిన్సిపాల్ ప్రభుత్వ మెడికల్ కాలేజీ, కొత్తగూడెం, డా. రాధామోహన్, సూపరింటెండెంట్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి కొత్తగూడెం, డా పుష్పలత ఆర్ఎంఓ, గౌరవ అతిధులుగా రీజియన్ చైర్ పర్సన్ ఎంజెఎఫ్ లయన్ డా డి.పి.సి.రావు, జోన్ చైర్‌పర్సన్ ఎంజెఎఫ్ లయన్ మండల రాజేశ్వరరావు, ప్రెసిడెంట్ లయన్ బానోత్ సక్రునాయక్, సెక్రెటరీ లయన్ మూడ్ బాలునాయక్, ట్రెజరర్ లయన్ సల్లూరి నిరంజన్, లయన్స్ లీడర్స్ గుత్తుల శ్రీనివాస్, లగడపాటి రమేష్, సంపత్, విజయలక్ష్మి, నాగలక్ష్మి, పారిజాతం, తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రయ్య కుటుంబానికి రూ. 2 లక్షలు అందజేసిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్)– పద్మ శ్రీ అవార్డు గ్రహీత సకిని రామచంద్రయ్య కుటుంబానికి దశ దిన కర్మల నిమిత్తం రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ మేరకు రూ. 2 లక్షలు పినపాక ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు సోమవారం అందజేసారు.



## ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో డాక్టర్ నూరిమెహరున్నిసా కు సన్మానం



లక్ష్మీదేవిపల్లి, సూర్య(మేజర్ న్యూస్ )– మండలం సాయినగర్ లోడాక్టర్స్ డే సందర్భంగా ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో ఉమెన్స్ గిల్డ్ భద్రాద్రి జిల్లా అధ్యక్షురాలు, రేగళ్ల ప్రభుత్వ వైద్య అధికారి డాక్టర్ నూరిమెహరున్నిసాకు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ జి ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు లోగాని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖాసీం,ఉమెన్స్ గిల్డ్ అడ్వైజర్ ఎం.జ్యోతిరాణి, నసీంపాషా, సోనా, నాహిద్ ఫాతిమా లు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## జాతీయ శతాధిక కవి సమ్మేళనంలో రాజేష్‌కు సన్మానం

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – శ్రీశ్రీ కళా వేదిక సాహిత్య సంస్థ ఆధ్వర్యంలో సూర్యాపేటలో జరిగిన 136 వ జాతీయ శతాధిక కవుల సమ్మేళనంలో రాజేష్ పాల్గొని గజల్స్ ఆలపించారు. శ్రీశ్రీ కళా వేదిక సాహిత్య సంస్థ కొత్తగూడెం పట్టణానికి చెందిన యువ గజల్ కవి రాజేష్‌ను ఘనంగా సన్మానించారు. రాజేష్ గజల్స్ సభికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా రాజేష్‌ను శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ కత్తిమండ ప్రతాప్, తెరసం అధ్యక్షులు, ప్రముఖ కవి, కేంద్ర సాహిత్య అకాడమీ సలహామండలి సభ్యులు కాళేశ్వరం శంకరం, శ్రీశ్రీ కళా వేదిక కన్వీనర్ కొల్లి రమాదేవి, అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం చేతుల మీదుగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కవులు బుక్క సత్యనారాయణ, కొత్తపల్లి కృష్ణారావు, యణమనగండ్ల రాజేందర్, ప్రముఖులు పాల్గొన్నారు.



# గురుకులాలలో బదిలీలు , ప్రమోషన్లకై ఎదురుచూపులు...

**-తక్షణమే జీవో విడుదల చేయాలి....**
**-టీఈఏ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ శ్యామ్ కుమార్**

దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)-రాష్ట్రవ్యాప్తంగా పాఠశాల, విద్యాశాఖ ఆధ్వర్యంలో అన్ని పాఠశాలలో ఉపాధ్యాయులకు బదిలీలు ప్రమోషన్లు విజయవంతంగా ముగిశాయని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు సూతకాని శ్యామ్ కుమార్ అన్నారు.సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ అధికారికంగా బదిలీలు, ప్రమోషన్లకు సంబంధించి ఉత్తర్వులు వెలువడి నేడు వారు నూతన పాఠశాలలలో జాయిన్ అవుతున్నారని అదే క్రమంలో ఎన్నో సంవత్సరాలుగా బదిలీలు ప్రమోషన్లు కోసం ఎదురు చూస్తున్న గురుకుల ఉద్యోగుల బదిలీలు, ట్రాన్స్ఫర్లు సంబంధించి జీవో వెలువడలేదనీ, ఈ విషయం లో గురుకుల



ఉద్యోగుల ఆవేదనను ప్రభుత్వం అర్థం చేసుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాసంవత్సరం మొదలైన గురుకుల టీచర్లు తమ పిల్లలను ఎక్కడ చదివించాలో తెలియని అయోమయ స్థితిలో ఉన్నారనీ, బదిలీలు అయితే ఉద్యోగులైన భార్యాభర్తలు తమకు దగ్గర పని చేయాలని ఆశతో ఎదురుచూస్తున్నారన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం నుండి ఎటువంటి జిఓ ఇంకా రాకపోవడంతో ఆందోళన చెందుతున్నారనీ తెలియజేశారు.ఇటీవలే ప్రభుత్వం గురుకులాల్లో 317 జీవో అమలు చేశారనీ , దానికి అనుగుణంగా సీనియార్టీ లిస్టును కూడా తయారు చేయడం జరిగిందనీ ఇందుకు కృషీ చేసిన గురుకుల సెక్రటరీ సీత మహాలక్ష్మి మేడమ్ కి ప్రభుత్వం అధికారులకు కృతజ్ఞతలు చెప్పారు. ఇదే స్ఫూర్తి తో జీవో ను విడుదల చేస్తే ఏళ్ల తరబడి గురుకులాలలో బదిలీలు ప్రమోషన్ల నిరీక్షణకు తెర పడుతుందని, బదిలీలు ప్రమోషన్ ముగిగానే గురుకులం లో కొత్తగా నియామకాలను చేపట్టవచ్చు అని, ఈ విధంగా కొత్తగా గురుకులం లో ఉద్యోగం పొందిన వారికి న్యాయం జరుగుతుందన్నారు. అదేవిదంగా 317 జి ఓ ద్వారా నష్టపోయిన ఉద్యోగులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి బట్టీ విక్రమార్కకీ విజ్ఞప్తి చేశారు.

## ఆపరేషన్ ముస్కాన్ ద్వారా బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన

**-ఎస్పీ రోహిత్ రాజు**

**-జిల్లావ్యాప్తంగా ఐదు ప్రత్యేక బృందాలు ఏర్పాటు**



కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్ )- బాల కార్మిక వ్యవస్థని నిర్మూలించడంలో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ ఈనెల 1వ తేదీ నుండి 31వరకు నిర్వహించబడుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ పరిశ్రమలు, వ్యాపార సముదాయాలలో బాల కార్మికుల విముక్తి కోసం దాడులు నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం ఐదు ప్రత్యేక బృందాలను ఈ దాడులను నిర్వహించడానికి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ దాడులలో భాగంగా బాలకార్మికులను పట్టుకొని వారికి విముక్తి కలిగించడం జరిగుతుందని తెలిపారు. బాలబాలికలను పనిలో పెట్టుకున్న యాజమానులపై కేసులు నమోదు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఆపరేషన్ ముస్కాన్-%శ% బృందాల ద్వారా పట్టుకున్న చిన్నారులను గుర్తించి వారి తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించడం జరుగుతుందని వివరించారు.అనంతరం పిల్లల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. అనాధ పిల్లలను సంరక్షణ గృహాలకు తరలించడం జరుగుతుందని తెలియజేసారు.జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు కనబడితే వెంటనే డయల్100 కి కానీ 1098కి కానీ ఫోన్ చేసి పోలీస్ వారికి సమాచారం ఇవ్వగలరని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.ఆపరేషన్ ముస్కాన్- ద్వారా జిల్లాలో బాల కార్మికులను గుర్తించి వారిని సంరక్షించడమే ప్రధాన ధ్యేయమని ఈ సందర్భంగా తెలియజేశారు.

## ఎల్.వి శ్వనాథంకు విప్లవ జోహార్లు



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)- సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీనియర్ నాయకులు విశ్వనాథం సోమవారం ఉదయం 10:30 గంటలకు గుండెపోటు కారణంగా మరణించాడు.ఆయనకు సంతాప%శీ% తెలుపుతూ పార్టీ ఇల్లందు కార్యాలయం వద్ద జెండాను అవనతం చేసి సంతాపాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు జే. సీతారామ య్య ప్రసంగిస్తూ విశ్వనాథం ఇల్లందు మండలం రొంపేడులో పేద దళిత కుటుంబంలో 1962 లోజూన్ 13%ఖు% జన్మించాడని, ఇల్లందు మొయిన్ రోడ్ హైస్కూల్లో 9వ తరగతి వరకు చదువుకున్నాడని తెలిపారు.ఇల్లందు ప్రాంతంలో పనిచేస్తున్న ప్రతిఘటన పోరాట దళాల ప్రభావంతో చైతన్యవంతమై ప్రజాక్షేత్రంలోకి వచ్చాడని, ఇల్లందు ప్రాంతంలో అమలు జరుగుతున్న దోపిడీ, పీడన,గుండాయిజం,రౌడీ గ్యాంగులకు వ్యతిరేకంగా పోరాడాడన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం,వ్యవసాయ కూలీల వేతనాలు, రైతు సమస్యలపై,ఆదివాసి ప్రజల సమస్యలపై వ్యతిరేకంగా జరిగిన ఉద్యమాలలో విశ్వనాథం చురుకుగా పాల్గొన్నారు.ఇల్లందులో డిగ్రీ కాలేజీ స్థాపన కోసం,కార్మిక వాడల్లో ఇళ్ల స్థలాలు,నీటి సౌకర్యం, కరెంటు కోసం సాగిన ఉద్యమాలలో పాల్గొన్నారు.స్టేషన్ బస్తీ, సబ్ జైలు బస్తీ ఇండ్ల స్థలాల పోరాటంలో, సారా నిషేధ ఉద్యమంలో, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఎంతో చురుకుగా పాల్గొన్నారు.విశ్వనాథంపై శత్రువు దాడులు అనేకం జరిగాయి.అనేక తప్పుడు కేసులలో ఆయనను ఇరికించారు. హత్యకేసులతో పాటు అనేక కేసులను బనాయించారు.అక్రమంగా అరెస్టులు చేసి పోలీసు లాకప్పులలో చిత్రహింస లకు గురిచేసి అనేక రోజులపాటు నిర్బంధించారన్నారు. మేజర్ గ్రామ పంచాయతీ రొంపేడుకు ఉప సర్పంచ్ గా పనిచేశారని, 2000 సంవత్సరంలో కార్మిక ఉద్యమ అవసరాల రీత్యా కొత్తగూడం సెంటర్ కు వెళ్లాలని పార్టీ చేసిన నిర్ణయం ప్రకారం విశ్వనాథం కొత్తగూడేం వెళ్ళాడన్నారు.నాటి నుండి నేటి వరకు కొత్తగూడెం సెంటర్లో అనుకూల పరిస్థితి,ఎన్ని ఆటంకాలు, ఇబ్బందులు వచ్చినా పట్టుదలతో తన భార్యతో పాటు ఉంటున్నాడని తెలిపారు. పాల్వంచ ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీలు,ప్రజల సమస్యల పరిష్కారంలో నిత్యం అందుబాటులో ఉండేవాడు. కొత్తగూడెం పట్టణంలో సింగరేణి గని కార్మికులు, మోటార్ కార్మికులు, హమాలీ కార్మికులు, భవన నిర్మాణ కార్మికుల సమస్యల కోసం ఎన్నో ఉద్యమాలను నిర్వహించాడు. పాల్వంచకు భవన నిర్మాణ కార్మిక సంఘం, హమాలీ కార్మిక సంఘంను విస్తరింపజేశాడు. భారత కార్మిక సంఘాల సమాఖ్య కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడిగా పార్టీకి సీనియర్ జిల్లా నాయకులుగా కొనసాగుతున్న విశ్వనాథం అవినీతికి, బంధుప్రీతికి, అక్రమ ఆస్తుల సంపాదనకు, తప్పుడు పద్ధతులకు పాల్పడే వారికి వ్యతిరేకంగా నిరంతరం పోరాడేవాడు. ఎల్.విశ్వనాథం మృతి వల్ల ఒక నికార్సైన ఆదర్శవంతమైన విప్లవ కమ్యూనిస్టు నాయకున్ని జిల్లా ఉద్యమం కోల్పోయింది. ఆయనకు పార్టీ జిల్లా కమిటీ తరఫున విప్లవ జోహార్లు అర్పిస్తున్నాం. ఆయన కుటుంబ సభ్యులకు పార్టీ జిల్లా కమిటీ నుండి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాసుద్దిన్, మోకాళ్ల రమేష్, యదళ్లపల్లి సత్యం,కొండపల్లి శ్రీనివాస్, ఉమా,వరప్రసాద్, మహేందర్, సాయి,వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## విశ్వనాథం మృతి విచారకరం - కందగట్ల సురేందర్



కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) న్యూ డెమోక్రసీ మాస్ లైన్ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు ఇప్పు రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎల్ విశ్వనాథం మృతి విచారకరమని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు కందగట్ల సురేందర్ అన్నారు. సోమవారం అయన మాట్లాడుతూ విశ్వనాథం సోమవారం ఉదయం గుండె నొప్పితో మరణించడం కుటుంబానికి, బంధువులకు, పార్టీకి ప్రజలకు ఆయన లేని లోటు పుడ్చలేనిదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విశ్వనాథం సుమారు నాలుగు దశాబ్దాలకు పైగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విప్లవోద్యమంలో క్రియాశీలకమైన పాత్ర పోషించారని అయన ఆకస్మిక మరణం విప్లవోద్యమానికి, బడుగు బలహీన వర్గాల ప్రజలకు తీరనిలోటన్నారు. గోదావరి లోయ ప్రతిఘటన పోరు బాటలో అజ్ఞాత అన్నలకి అండగా, అనేక కష్టనష్టాలు కోర్చుకొని నిర్బంధాలు జైలు జీవితాలని చవిచూసిన మహానాయకుడని కొనియాడారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో పుట్టి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అందించిన రాజకీయాలను ఉనికిపుచ్చుకొని ఏజెన్సీ పల్లె బతుకులలో వారి పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని దున్నేవానికే భూమి కావాలని నినాదించిన యుగపురుషుడన్నారు.ప్రగతిశీల యువజన సంఘం లో యువతగా పనిచేస్తూ, డిగిపిడికిలి బిగించి యువతరమా నవతరమా ఇదే అతను కదలి రమ్మని నినాదించాడు. పల్లెల్లో సామ్రాజ్యవాద విష సంస్కృతికి వ్యతిరేకంగా,పల్లె యువతరాన్ని తట్టి లేపి విప్లవోద్యమంలో ప్రయాణించాలని పిలుపునిచ్చాడన్నారు.ఒకే జెండా కింద తను నమ్ముకున్న సిద్ధాంతం కోసం నిరంతరం పీడితల పక్షాన పోరాడుతూ అమరుడవడం ఎల్ వి అన్న జీవితం విప్లవోద్యమంలో చిరకాలం సదా చిరస్మరణీయులుగా నిలిచి ఉంటారనిన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ నూతన ప్రధాన కార్యదర్శిగా ఎలుగూరి నగేష్ కుమార్

కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభనూతన ప్రధాన కార్యదర్శిగా ఇల్లందు పట్టణానికి చెందిన ఎలుగూరి నగేష్ కుమార్ ను సోమవారం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు ధారా రమేష్ నియమించారు. ఈ మేరకు నియామకపు పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యులు పెండ్యాల విజయభాస్కర్, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పల్లెల చంద్రశేఖర్, ఇల్లందు మండల అధ్యక్షులు ప్రొద్దుటూరు నాగేశ్వరరావు, ఇల్లందు పట్టణ అధ్యక్షులు అర్వేపల్లిరాధాకృష్ణ, ఎలుగూరి మధు, తాటిపల్లి సుబ్బారావు, బసవయ్య, అను బాబు, సైఫా రాజశేఖర్, మేడా గణేష్, కొయ్యాడా నగేష్ తదితరులు పాల్గొన్నారు.



## పత్తి సాగు చేస్తున్న పొలాలను పరిశీలించిన ఏఈఓ లక్ష్మణరావు

పినపాక సూర్య (మేజర్ న్యూస్)-మండలపరిధిలోని ఈ బయ్యారం



పంచాయతీ పరిధిలో గల, ఎల్చిరెడ్డిపల్లి గ్రామంలో రైతులు సాగు చేస్తున్న పత్తి పొలాలను సోమవారం వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి కొమరం లక్ష్మణరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సాగు చేస్తున్న ప్రతి పంటను వ్యవసాయ శాఖ అధికారుల వద్దకు వెళ్లి పంట నమోదు చేసుకోవాలని సూచించారు. నాణ్యమైన విత్తనాలను వాడాలని తెలిపారు. రైతులు సాగు చేస్తున్న విత్తనాలకు తప్పనిసరిగా షాపుల వద్ద నుండి బిల్లు తీసుకోవాలని అన్నారు. లైసెన్స్ ఉన్న షాపుల్లోనే విత్తనాలు కొనాలని తెలిపారు.

## కేటీపీఎస్ ప్లాంట్ ను సందర్శించిన కలెక్టర్, ఎమ్మెల్యే కూనంనేని.



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్ )- పాల్వంచలోని కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ ఏడవ దశ ప్లాంటును మూసివేసిన కారణంగా కూల్చివేసిన స్క్రాప్ ను తొలగించడంలో అవినీతి అక్రమ కార్యక్రమాలు జరిగాయని ఆరోపణలు రావటంతో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ , కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు సోమవారం ప్లాంట్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఎనిమిదవ దశ సి ఈ వెంకటేశ్వరరావును అడిగి కొన్ని వివరాలు తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ ఆఫీస్ కు సంబంధించిన ఫైళ్లను పరిశీలించారు. ఈ విషయంపై మరింత సమగ్రమైన విచారణ జరిపి ఏవైనా అక్రమ కార్యక్రమాలు జరిగితే చర్యలు తీసుకునే అవకాశం ఉంది.